E KABURU - Digital News Paper
E-PAPER
ఈ-కబురు
@ekaburu.com
ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం
హైదరాబాద్ (తేదీ) 05-05-2026 (వారం) మంగళవారం సంపుటి: 02 || సంచిక:123 || పేజీలు–6
www.ekaburu.com

పశ్చిమ బెంగాల్	293
బీజేపీ	206
తృణమూల్	81
కాంగ్రెస్	2
తమిళనాడు	234
డీఎంకే	108
డీఎంకే +	73
అన్నాడీఎంకే +	53
అస్సాం	126
బీజేపీ +	102
కాంగ్రెస్ +	21
పనియూడీఎఫ్	2
పుదుచ్చేరి	30
ఎన్డీయే +	18
డీఎంకే +	6
డీఎంకే +	3
కేరళ	140
యూడీఎఫ్	102
ఎల్డీఎఫ్	35
బీజేపీ	3

బెంగాల్ టైగర్ బీజేపీ

ఎన్నికల్లో బీజేపీ కి అఖండ విజయం దక్కింది
ఎన్నికల్లో కీలకంగా అవినీతి ఆరోపణలు
మహిళల భద్రత, హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణ, సిఏఏ అమలు అంశాలే
బీజేపీ అస్త్రాలు
లెఫ్ట్, కాంగ్రెస్ బలహీనతతో పుంజుకున్న కాషాయదళం

ఈ-కబురు,

బెంగాల్ రాజకీయాల్లో చరిత్రాత్మక మలుపు తిరిగింది. 15 ఏళ్ల పాటు అఖండ ఆధిపత్యంతో కొనసాగిన తృణమూల్ కాంగ్రెస్‌కు చెక్ పెడుతూ బీజేపీ ఘన విజయం సాధించింది. 'మా, మాటీ, మానుష్' నినాదంతో అధికారంలోకి వచ్చిన టీఎంసీ, అదే ప్రజల మధ్య విశ్వాసం కోల్పోయి ఓటమిని చవిచూసింది. 2021లో చేజారిన అవకాశాన్ని 2026లో బీజేపీ భారీ మెజారిటీతో అందిపుచ్చుకుని బంగాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. ఉన్నతస్థాయి వరకు టీఎంసీ నాయకులపై అవినీతి ఆరోపణలు బంగాల్‌లో బీజేపీ ప్రభంజనానికి ప్రధాన కారణం టీఎంసీ ప్రభుత్వంపై పెరిగిన ప్రజా వ్యతిరేకత. 15 ఏళ్ల పాలనలో కింది స్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకు వచ్చిన అవినీతి ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించాయి. ముఖ్యంగా స్కూల్ సర్వీస్ కమిషన్ ఉపాధ్యాయ నియామకాల కుంభకోణం, రేషన్ పంపిణీ లోపాలు, బొగ్గు, ఇసుక అక్రమ రవాణా ఆరోపణలు ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీశాయి. కొందరు మంత్రులు, కీలక నేతల ఇళ్లలో భారీ మొత్తంలో నగదు స్వాధీనం కావడం, మధ్యతరగతి, చదువుకున్న వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని కలిగించింది. ఈ వ్యతిరేకతను బీజేపీ సమర్థంగా తనవైపు తిప్పుకోవడంలో సఫలమైంది.

మిగతా 2లో

భారత ప్రజాస్వామ్యంపై నమ్మకం కల్పించిన రోజిది. మన రాజ్యాంగం, రాజ్యాంగ సంస్థలు విజయం సాధించాయి. పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి, తమిళనాడు, కేరళ ప్రజలకు తలవంచి నమస్కరిస్తున్నాను. భాజపా కార్యకర్తలనూ అభినందిస్తున్నాను. గతేడాది నవంబరు 14న బిహార్ ఎన్నికల ఫలితాలు వచ్చినప్పుడు, గంగా నది బిహార్ నుంచి గంగాసాగర్ (పశ్చిమ బెంగాల్) వరకు వెళుతుందని చెప్పాను. ఈ రోజు పశ్చిమ బెంగాల్ విజయంతో, గంగోత్రి (ఉత్తరాఖండ్) నుంచి గంగాసాగర్ వరకు కమలం వికసించింది.

ప్రధాని మోదీ

02

ఫలించని మమత ఒంటరి పోరాటం

ఈ-కబురు,, ప్రధాని నరేంద్రమోదీ... భాజపా చాణక్యుడు అమిత్‌షా... వివిధ రాష్ట్రాల నుంచి భాజపా ముఖ్యమంత్రులు...

తమిళనాట దళపతి సంచలనం

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త శకం
విజయంతో కలిసేవరు?
ఏ పార్టీకి సరైన మెజారిటీ
108 స్థానాలతో అతిపెద్ద పార్టీ టీడీపీ
ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు
మరో 10 సీట్లు అవసరం

ఈ-కబురు,,చెన్నయ్ మే 4 :

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త శకం ప్రారంభమైంది. ఐదు దశాబ్దాలుగా డీఎంకే-అన్నాడీఎంకే మధ్యే తిరిగిన అధికారం, ఇప్పుడు కొత్త నాయకుడి చేతికి చేరింది. సినీ రంగంలో అపారమైన ప్రజాదరణ పొందిన దళపతి విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) తొలి ఎన్నికల్లోనే చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఈ విజయానికి దారి తీసిన ప్రధాన కారణాలేంటి అనే అంశంపై కథనం. మొదటిగా, తమిళనాటలో దశాబ్దాలుగా కొనసాగుతున్న ద్విపార్టీ వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి పెరిగింది. 1967 నుంచి రాష్ట్రంలో ప్రధానంగా డీఎంకే లేదా అన్నాడీఎంకే మాత్రమే అధికారంలో ఉండటం, అవినీతి ఆరోపణలు, కుటుంబ పాలన వంటి అంశాలు ఓటర్లలో విసుగును పెంచాయి. ఈ పరిస్థితుల్లో బలమైన మూడో ప్రత్యామ్నాయం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు టీవీకే ఆశాకిరణంగా కనిపించింది.

మిగతా 2లో

02

తల దించిన స్టాలిన్

ఈ-కబురు,, చెన్నై: ఎన్నికల సమయంలో విజయంపై డీఎంకే శ్రేణుల అతివిశ్వాసం, తామే గెలిచి తీరుతామనే ధీమా ఆ పార్టీ కొంపముంచాయి.

03

బంగాల్, అసోం, పుదుచ్చేరిలో బీజేపీ ఘనవిజయం

ప్రధాని మోదీ హర్షం
సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవం అందిస్తాం

పుదుచ్చేరిలో ఎన్డీఏదే అధికారం

వరుసగా రెండోసారి విజయాన్ని సాధించిన ఎన్‌డీఏ కూటమి
కలిసొచ్చిన రంగసామి నాయకత్వం,
సంక్షేమ పథకాలు
రెండో స్థానానికే పరిమితమైన ఇండియా కూటమి

(ఈ-కబురు,,ప్రత్యేక ప్రతినిధి)

కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిని ఎన్‌డీఏ కైవసం చేసుకుంది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు తగ్గట్లుగానే ఎన్‌డీఏ కూటమిలోని ఆల్ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్‌సీ) విజయకేతనం ఎగురవేసింది. మొత్తం 30 అసెంబ్లీ స్థానాల్లో మ్యాజిక్ ఫిగర్‌ను దక్కించుకుంది.

మిగతా 2లో

అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

ఈ-కబురు,,అసోం మే 4 :

అసోంలో బీజేపీ వరుసగా మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతీయ నాయకత్వం, ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ క్షేత్రస్థాయి వ్యూహాలు ఈ విజయానికి ప్రధాన కారణమయ్యాయి. అధికార ఎన్‌డీఏ కూటమిలోని ప్రాంతీయ పార్టీల మద్దతు, బీజేపీ జనరంజక ఎన్నికల మేనిఫెస్టో కూడా ఈ భారీ విజయంలో కీలక పాత్ర పోషించాయి. మొత్తం మీద ఎగ్జిట్ పోల్స్ అంచనాలకు అనుగుణంగా కమలదళం విజయఢంకా మోగించింది. ఈ హ్యాట్రిక్ విజయంతో అసోంలో బీజేపీ పట్టు మరింత బలపడిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అసోంలో బీజేపీ హ్యాట్రిక్‌కు ఊతమిచ్చిన అసలుసిసలు కారనాలు అనేకం.

మిగతా 2లో

కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెర

ఈ-కబురు,న్యూ డిల్లి 4; కేరళలో లెఫ్ట్ దేశంలో కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెరపడింది.డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ఓటమితో, దేశంలో కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెరపడింది.

03

కరెంట్ అక్రమాలపై సీబీఐ!

- జస్టిస్ లోకూర్ కమిషన్ నివేదిక ఆధారంగా విచారణ
- మంత్రివర్గ భేటీలో కీలక నిర్ణయం
- మీడియాకు వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి
- ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం, యాదాద్రి, భద్రాద్రి ప్లాంట్లపై నివేదిక సీబీఐకి అప్పగించాలని తీర్మానం
- భూముల మార్కెట్ ధరలు,రిజిస్ట్రేషన్ చార్జీల పెంపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్
- 26వ తేదీలోగా కొత్త ధరలు,చార్జీలు ఖరారు చేయాలని ఆదేశం

ఈ-కబురు,హైదరాబాద్:

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందంతో పాటు యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంలో తీవ్ర అక్రమాలు చోటుచేసుకున్నాయని సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ మదన్ బి.లోకూర్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా..వీటిపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) విచారణ కోరాలని రాష్ట్ర మంత్రివర్గం తీర్మానించింది. జస్టిస్ లోకూర్ నివేదికను సీబీఐకి అప్పగించాలని నిర్ణయించింది. మరోవైపు రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలను పెంచాలని కూడా కేబినెట్ తీర్మానించింది. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం సచివాలయంలో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా 9 నెలల క్రితం సీబీఐ విచారణను కోరిన రాష్ట్ర ప్రభుత్వం..తాజాగా విద్యుత్ రంగ నిర్ణయాలపై సైతం సీబీఐతో విచారణ జరిపించాలని నిర్ణయించడం గమనార్హం.

మిగతా 3లో

సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో కుంభకోణం..

రైతులకు నష్టమంటూ కేటీఆర్ విమర్శలు

రూ.1.60 లక్షల కోట్లు మేర అమ్మలు వచ్చిన సంస్థ
వరదల పోలం.. బియ్యం సగం కూడా అందించలేకపోయింది
అందులో భారీ అక్రమాలు
టీడీపీ హయాంలోనే డీసెంట్రల్ కేటాయింపుల ఆరోపణ

ఈ-కబురు,హైదరాబాద్ / సంగారెడ్డి

: అందే ప్రభుత్వం ధాన్యం కొనక లేదుః కేటీఆర్ :రాష్ట్ర ప్రజలకు, సంగారెడ్డి/సిద్దిపేట రైతులకు ప్రభుత్వం ధాన్యం కొనడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం రైతులకు సరైన మద్దతు ఇవ్వడంలో విఫలమైందని అన్నారు. రూ

మిగతా 3లో

పాలమూరు నుంచే.. కవిత తొలి అడుగు

03

- కృష్ణా జలాల్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై గళమెత్తనున్న టీఆర్ఎస్ అధినేత్రి
- 8న చౌదరిగూడెం వద్ద పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ
- పోస్టర్ ఆవిష్కరించిన తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

టీఎస్‌పీఎస్సీ నియామకాలు తుది తీర్పునకు లోబడే..

దూరవిద్య డిగ్రీల చెల్లుబాటు కేసులో సుప్రీంకోర్టు స్పష్టికరణ
తదుపరి విచారణ జూలై 29కి వాయిదా
వర్సిటీల ప్రాదేశిక పరిధి, యూజీసీ నిబంధనలపై కీలక వ్యాఖ్యలు

ఈకబురు,హైదరాబాద్ న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చేపట్టే నియామకాలు తమ తుది తీర్పునకు లోబడి ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దూరవిద్య ద్వారా పొందిన డిగ్రీల చెల్లుబాటు, తెలంగాణ వెలుపల

మిగతా 3లో

కేరళలో యూడీఎఫ్ కూటమికి పట్టం

....యూడీఎఫ్ గెలుపులో మేనిఫెస్టో కీలక పాత్ర

02

ఈకబురు,కేరళ మే 4;

కేరళం ఓటర్లు ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేశారు. వరుసగా మూడోసారి అధికారం చేపట్టి రికార్డ్ సృష్టించాలని భావించిన ఎ ల్ డి ఎఫ్ కు గట్టి షాక్ ఇచ్చారు. పదేళ్ల తర్వాత కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమికి పట్టం కట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికలు, ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలతో ఆత్మవిశ్వాసంతో ఉన్న యూడీఎఫ్ 82 స్థానాల్లో విజయం సాధించి మ్యాజిక్ ఫిగర్‌ను దాటేసింది. తద్వారా పదేళ్ల అధికార పీఠాన్ని దక్కించుకుంది. కేరళంలో కాంగ్రెస్ గెలవడానికి కారణాలు ఏంటి? ఇప్పుడు తెలుసుకుందాం.

దెబ్బ తిన్నాక.. దంచి కొట్టింది

- ముంబయికి ఓ విజయం
- చెలరేగిన రోహిత్, రికెల్టన్
- లఖ్‌నవూకు వరుసగా ఆరో ఓటమి

06

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త శకం

సిద్ధాంతపరంగా కూడా!
విజయ్ వ్యక్తిగత నిర్ణయాలు కూడా పార్టీ విజయానికి కీలకంగా మారాయి. తన కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే కోట్లాది రూపాయల రెమ్యునరేషన్ వచ్చే సినిమాలను పూర్తిగా వదిలేయడం ఆయనపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది. ప్రజాసేవకే ప్రాధాన్యం ఇస్తున్నానని ఇచ్చిన సందేశం ఓటర్లను బలంగా ఆకట్టుకుంది. ఇక సిద్ధాంతపరంగా కూడా టీవీకే స్పష్టమైన దిశను చూపించింది. మత, కుల విభజనలకు దూరంగా ఉండే సెక్యులర్ భావజాలం, సామాజిక న్యాయం, సమానత్వం వంటి అంశాలను ముందుకు తీసుకెళ్లింది. పెరియార్, కామరాజర్, అంబేద్కర్ ఆలోచనలను సమన్వయం చేస్తూ అన్ని వర్గాలను ఆకర్షించే ప్రయత్నం చేసింది.

ప్రధాన బలంగా ఫ్యాన్ బేస్
విజయ్‌కు ఉన్న భారీ ఫ్యాన్ బేస్ ఈ ఎన్నికల్లో ప్రధాన బలం అయింది. సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయ్ మక్కల్ ఇయక్కం క్రమంగా శక్తిమంతమైన రాజకీయ క్యాడర్‌గా మారింది. రక్తదాన శిబిరాలు, విద్యా సహాయం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు వంటి కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయి. యువత మద్దతు టీవీకే విజయానికి కీలకం. మొదటిసారి ఓటు వేసిన యువత పెద్దఎత్తున విజయ్‌కు మద్దతు తెలిపారు. ఉద్యోగ అవకాశాలు, విద్యా సంస్కరణలు, పారదర్శక పరీక్షా విధానం వంటి హామీలు వారికి ఆకర్షణీయంగా మారాయి. మహిళల కోసం ప్రత్యేక సంక్షేమ పథకాలు కూడా సైలెంట్ ఓటును టీవీకే వైపు మళ్లించాయి.

ఓటర్లను ఆకట్టుకున్న విజయ్ వ్యక్తిత్వం
డిజిటల్ ప్రచారం కూడా పార్టీకి బలంగా పని చేసింది. సోషల్ మీడియా వేదికల్లో విజయ్ అభిమానులు ముందుండి ప్రచారం నిర్వహించారు. వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ద్వారా పార్టీ సిద్ధాంతాలు, మేనిఫెస్టో ప్రజలకు చేరేలా చేశారు. ఇది గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రభావం చూపింది. విజయ్ వ్యక్తిత్వం కూడా ఓటర్లను ఆకట్టుకుంది. సాధారణ జీవనశైలి, ప్రజల్లోకి వెళ్లి మమేకం కావడం, అభిమానులతో దగ్గర సంబంధం పెట్టుకోవడం వంటి లక్షణాలు ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి. అన్నాగా పిలిచే ఈ అనుబంధం ఓట్ల రూపంలో ప్రతిఫలించింది.

ఫలించని మమత ఒంటరి పోరాటం

ఈకబురు,,
ప్రధాని నరేంద్రమోదీ... భాజపా చాణక్యుడు అమిత్‌షా... వివిధ రాష్ట్రాల నుంచి భాజపా ముఖ్యమంత్రులు... ముఖ్యనేతలు... అన్నింటికి మించి క్షేత్రస్థాయిలో ఆరెస్సెస్... వీటన్నింటినీ తట్టుకొని తృణమూల్‌ను గట్టెక్కించేందుకు మమతా బెనర్జీ చేసిన ఒంటరిపోరాటం అంతా ఇంతాకాదు! అభ్యర్థులను కాదు... నన్ను చూసి ఓటు వేయండంటూ... పశ్చిమ బెంగాల్‌ను అప్రతిహతంగా 15 ఏళ్లు పాలించిన మమతా బెనర్జీకి ఈసారి రాజకీయంగా గట్టి షాక్ తగిలింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి.. బెంగాల్‌లో తిరుగులేని శక్తిగా కొనసాగాలని, జాతీయ రాజకీయాల్లో కీలకంగా మారాలనుకున్న ఆమె ప్రయత్నాలకు అడ్డుకట్ట వేసింది. ప్రస్తుతానికి బెంగాల్‌లో దీదీ శకం ముగిసినట్లేనా అనే ప్రశ్న తలెత్తుతుంది. కారణం... మళ్లీ అసెంబ్లీ ఎన్నికల నాటికి ఆమెకు 76 ఏళ్లు వస్తాయి.అందరికీ దీదీగా (అక్కగా) సుపరిచితురాలైన మమతా బెనర్జీ భావోద్వేగ రాజకీయాలు చేశారు. బెంగాల్ రాజకీయాల్లో ఆమె అందుకున్న స్థానాన్ని ఏ ప్రత్యర్థీ అందుకోలేకపోయారు. ఆమె ఆచితూచి స్పందించే నేత కాదు. వ్యవస్థాగతపరంగానూ ఆలోచించే వ్యకి కాదు. చైతన్యవంతమైన, భావోద్వేగపూరితమైన నేతగానే కొనసాగారు. మమత.. డ్రాయింగ్ రూంల నుంచి, టీవీ స్టూడియోల నుంచి ఎదిగిన నేత కాదు. రైలు పట్టాలు, నిరసన ప్రదర్శనలు, వీధి పోరాటాలు, నిరాహార దీక్షలతో ఎదిగారు. ఎవరూ వెళ్లడానికి సాహసించని హింసాత్మక ఘటనలు జరిగే గ్రామాలకు ఆమె భయపడకుండా వెళ్లేవారు. విషాదాలు జరిగినప్పుడు ఆసుపత్రులకు వెళ్లి బాధితులను పరామర్శించేవారు. సాధారణ కార్మికులతో కలిసి ధర్నాల్లో కూర్చునేవారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడానికి ముందే ఆమె దీదీగా ప్రసిద్ధి చెందారు. అవినీతి దెబ్బమమత బెనర్జీ హయాంలో నేతల అవినీతి తృణమూల్‌ను భారీగా దెబ్బతీసింది. దీంతోపాటు నేతల విచ్చలవిడితనం, గర్వం నష్టం కలగజేశాయి. తృణమూల్‌ను అతి పెద్ద దెబ్బ.. టీచర్ల నియామక కుంభకోణం ద్వారా తగిలింది. మెరిట్, పారదర్శకత కోరుకునే సగటు బెంగాలీలను ఇది తీవ్ర కలవరపాటుకు గురి చేసింది. లంచాలు తీసుకుని ఉద్యోగాలిచ్చారన్న ఆరోపణలు చివరకు సుప్రీం కోర్టు దాకా చేరాయి.

బాధితుల పక్షాన నిలవకపోవడం
మహిళలపై దాడులు జరిగినప్పుడు వెంటనే స్పందించే మమతా బెనర్జీ ఇటీవలి కాలంలో పట్టించుకోలేదు. బాధితులను పరామర్శించలేదు. రాష్ట్రంలో జరిగిన ప్రతి సంఘటనా తృణమూల్‌ను ఇబ్బంది పెట్టింది. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం జరిగితే వెంటనే చర్యలు చేపట్టలేదు. ఈ ఘటన దేశవ్యాప్తంగా నిరసనలకు దారితీసింది. అయినా తృణమూల్ నుంచి పెద్దగా స్పందన లేదు. ఒకప్పుడు చిన్న ఘటన జరిగినా అక్కడ వాలే దీదీ.. ఈ ఘటనను తీవ్రంగా తీసుకోలేదు.

సర్‌తో షాక్
తృణమూల్ కీలక ముస్లిం ఓటు బ్యాంకును సర్ దెబ్బతీసింది. భవానీపుర్‌లో 93శాతం రక్షణను మమత కోల్పోయారు.
అక్రమ వలసదారులకు తృణమూల్ అండగా నిలుస్తోందన్న ఆరోపణలకు బలం చేకూర్చింది.
బంగ్లాదేశ్ వలసదారులకు మమత మద్దతుగా నిలుస్తున్నారన్న ఆందోళనతో హిందూ ఓట్లు ఏకీకృతమయ్యాయి.ఓట్లను తొలగిస్తారన్న భయంతో ఓటేయడానికి అందరూ తరలివచ్చారు. ఇది భాజపాకే ఎక్కువ లాభించింది.కేంద్ర బలగాలు, ఈవీఎంలపై నిఘా కారణంగా ఓటర్లు నిర్భయంగా ఓటేయడం.బెంగాల్‌లో భాజపా విజయం అనైతికం. 100కు పైగా స్థానాల్లో తీర్పును ఆ పార్టీ దోచుకుంది. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర బలగాల సహకారంతో ఎన్నికల సంఘం వ్యవహరించిన తీరు చట్ట విరుద్ధం.
మమతా బెనర్జీ

మమత ఆరోపణలతో ఏకీభవిస్తున్నాం
బెంగాల్‌లో 100కు పైగా స్థానాలను భాజపా దోచుకుందన్న మమత ఆరోపణలతో ఏకీభవిస్తున్నాం. తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు సాధించిన టీవీకే పార్టీ అధినేత విజయ్‌కు అభినందనలు. ఈ విజయం పెరుగుతున్న యువ స్వరానికి నిదర్శనం.
రాహుల్ గాంధీ

తల దించిన స్టాలిన్



ఈకబురు,, చెన్నై: ఎన్నికల సమయంలో విజయంపై డీఎంకే శ్రేణుల అతివిశ్వాసం, తామే గెలిచి తీరుతామనే ధీమా ఆ పార్టీ కొంపముంచాయి. వాస్తవానికి ఇతర పార్టీలతో పోల్చితే డీఎంకేకు క్షేత్రస్థాయిలో బలమైన శ్రేణులున్నాయి. బూత్ స్థాయిలో కూడా పటిష్ఠంగా ఉన్నారు. తమ ప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాలే గెలిపిస్తాయనే భరోసా ఎక్కువైంది. చివరిదాకా అదే ఆశ కొనసాగింది. పోలింగు రోజు అంతా మారిపోయింది. పోస్టల్ బ్యాలెట్స్ నుంచే ప్రజా వ్యతిరేకత కనిపించింది. అదే గాలి ఇతర రౌండ్లలోనూ కొనసాగింది. తద్వారా ప్రజలు డీఎంకేను సాగనంపడానికి సిద్ధమయ్యారనేది స్పష్టమైంది. 2021లో ఇచ్చిన హామీల్లో చాలావరకు నెరవేర్చలేదనే విషయాన్ని ప్రతిపక్షాలు బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లాయి. 80 శాతం పూర్తి చేశామని డీఎంకే చెప్పినా.. ప్రజలు వినిపించుకోలేదు

సొంత నియోజకవర్గంలో ఓడిన ముఖ్యమంత్రి
డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తన సొంత నియోజకవర్గం కొళత్తూర్‌లో ఘోర పరాజయం పాలయ్యారు. అదీ ఆ పార్టీకే చెందిన మాజీ ఎమ్మెల్యే చివరి క్షణంలో టీవీకేలో చేరి అక్కడ టికెట్ సాధించి మరీ.. స్టాలిన్‌ను 8,795 ఓట్ల తేడాతో ఓడించారు. ఆయనే వి.ఎస్.బాబు. ఈయన 2006లో పురసవాక్కంలో డీఎంకే ఎమ్మెల్యేగా గెలిచారు. ఈసారి టికెట్ దక్కకపోవడంతో ఫిబ్రవరిలో విజయ్‌ను కలిసి టీవీకే కండువా కప్పుకొన్నారు. కొళత్తూర్ సీటు సాధించి జెయింట్ కిల్లర్ అయ్యారు. చెపాక్‌తిరువల్లికేణి నుంచి పోటీ చేసిన స్టాలిన్ తనయుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తొలి మూడురౌండ్లు వెనకబడినా.. తర్వాత పుంజుకుని గెలిచారు. డీఎంకే మంత్రులు 16 మంది కూడా ఓడిపోయారు. బరిలో ఉన్న ఏకైక మహిళా మంత్రి గీతాజీవన్ తూత్తుకుడిలో ఓడిపోయారు. పార్లమెంటులో డీఎంకే పక్ష నేత టీఆర్ బాలు కుమారుడు, మంత్రి టి.ఆర్.బి.రాజా మన్నార్‌గుడిలో ఓడిపోయారు.

బెంగాల్ టైగర్ బీజేపీ

సందేశ్‌ఖాలీలో మహిళలపై అకృత్యాలు సాగించిన టీఎంసీ స్థానిక నేతలు
మమతా బెనర్జీకి అండగా నిలిచే మహిళలు ఈ ఎన్నికల్లో మాత్రం దూరమయ్యారు. సందేశ్‌ఖాలీ ఘటనల్లో మహిళలపై జరిగిన దాడులు, భూకబ్జాల ఆరోపణలు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. అలాగే కోల్‌కతాలో ఆర్.జి.కర్ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలి హత్యాచార ఘటనపై ప్రభుత్వం స్పందించిన తీరు విమర్శలకు దారి తీసింది. మహిళల భద్రతలో ప్రభుత్వం విఫలమైందన్న భావన బలపడింది. 'లక్ష్మీ భండార్' వంటి పథకాలు ఉన్నప్పటికీ, ఈ అసంతృప్తి మహిళలను బీజేపీ వైపు మళ్లించింది.

హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణతో రాజకీయంగా బీజేపీకి లాభం
రాజకీయంగా బీజేపీకి లాభించిన మరో కీలక అంశం హిందూ ఓటు బ్యాంక్ ఏకీకరణ. టీఎంసీ మైనార్టీలను ప్రసన్నం చేసుకునే రాజకీయాలు చేస్తోందన్న బీజేపీ ప్రచారం గ్రామీణ స్థాయిలో బలంగా చొచ్చుకుపోయింది. పౌరసత్వ సవరణ చట్టం అమలు ముఖ్యంగా బంగ్లాదేశ్ నుంచి వచ్చిన మతువా సమాజం, ఇతర శరణార్థుల్లో బీజేపీపై విశ్వాసాన్ని పెంచింది. నదియా, ఉత్తర 24 పరగణాలు, దక్షిణ 24 పరగణాల జిల్లాల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపించింది. దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న పౌరసత్వం కల నెరవేరుతుందన్న ఆశ బీజేపీకి ఓటు బ్యాంక్‌గా మారింది. అదే సమయంలో ఓటరు జాబితా సవరణ ప్రక్రియ కూడా ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపింది. నకిలీ ఓట్ల తొలగింపు, పారదర్శకత పెంపు వల్ల నిజమైన ఓటర్లే పెద్ద సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొన్నారు. రికార్డు స్థాయిలో నమోదైన ఓటింగ్ శాతం మార్పుకు సంకేతంగా నిలిచింది.

టీఎంసీని ఓడించే ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీ మాత్రమేనని భావించిన ప్రజలు
ప్రతిపక్ష పార్టీల బలహీనత కూడా బీజేపీకి కలిసి వచ్చింది. వామపక్షాలు, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో ప్రభావం చూపలేకపోయాయి. టీఎంసీకి వ్యతిరేకంగా ఉన్న ఓటర్లు ఈ పార్టీలకు కాకుండా నేరుగా బీజేపీకి మద్దతు ఇచ్చారు. ఫలితంగా ప్రతిపక్ష ఓటు చీలిక జరగకుండా బీజేపీకి ఏకపక్ష లాభం దక్కింది. టీఎంసీని ఓడించగల ఏకైక ప్రత్యామ్నాయం బీజేపీనే అన్న భావన ప్రజల్లో బలపడింది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం కూడా బీజేపీకి మేలు చేసింది. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉంటే అభివృద్ధి వేగవంతమవుతుందన్న సందేశాన్ని బలంగా తీసుకెళ్లింది. ప్రధాని నరేంద్ర మోదీ పలు సభల్లో బీజేపీ పాలిత రాష్ట్రాల అభివృద్ధిని బంగాల్‌తో పోల్చుతూ చేసిన ప్రసంగాలు ఓటర్లపై ప్రభావం చూపాయి.

గతంలో కంటే ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించిన బీజేపీ
బంగాల్‌లో బీజేపీ నాయకత్వం ఈసారి గతంలో కంటే ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. విపక్ష నేత సువేందు అధికారి క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేశారు. ఒకప్పుడు టీఎంసీలో కీలక నేతగా ఉన్న ఆయన, ఆ పార్టీ బలహీనతలను బాగా అర్థం చేసుకుని వ్యూహాలు రచించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ నాయకత్వం బూత్ స్థాయి వరకు పర్యవేక్షణ చేయడం పార్టీ యంత్రాంగాన్ని చురుకుగా మార్చింది. ప్రధాని మోదీ స్వయంగా ప్రచారంలో పాల్గొని కేడర్‌లో ఉత్సాహాన్ని పెంచారు. మమతా బెనర్జీ లక్ష్యంగా మోదీ చేసిన భావోద్వేగ ప్రసంగాలు కాషాయ క్యాడర్‌లో ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. మొత్తం మీద ప్రజా వ్యతిరేకతను అంచనా వేయడంలో టీఎంసీ విఫలమైంది. అవినీతి కుంభకోణాలు, మహిళల భద్రతపై ఆందోళనలు తృణమూల్ ఓటమికి ఒక ఎత్తైతే క్షేత్ర స్థాయిలో పక్కా వ్యూహంతో అడుగులు వేయడం బీజేపీకి చరిత్రాత్మక విజయాన్ని అందించింది.

పుదుచ్చేరిలో ఎన్డీఏదే అధికారం

ప్రజలు కూడా ఎన్‌డీఏ కూటమికే మొగ్గు చూపారు. ముఖ్యంగా కేంద్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉండటం బీజేపీ కూటమికి ప్లస్ పాయింట్‌గా మారాయి. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదాన్ని కూటమి బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని నమ్మించగలిగింది. దీనికి తోడు ఎన్డీఏలో ఉన్న ఏఐఎన్‌ఆర్‌సీ, బీజేపీ అన్నాడీఎంకే, ఎల్‌జేకే పార్టీలు మధ్య ఎలాంటి విబేధాలు లేకుండా సమన్వయంతో సీట్ల పంపిణీ జరిగింది. కూటమి ఐక్యత ఎన్డీఏ విజయాన్ని మరింత ఈజీ అయ్యింది. ఎన్నికల సమయంలో ఎన్డీఏ కూటమి ప్రకటించిన హామీలు ఓటర్లను ఆకట్టుకున్నాయి. నీటి ఏటీఎంలు, అటల్ క్యాంటీన్లు, మహిళలకు 2 ఉచిత ఎల్‌పీజీ సిలిండర్లు, బాలికలకు ఈస్కూటర్లు, స్థానికులకు ఉద్యోగ రిజర్వేషన్లు వంటి హామీలను ప్రకటించింది. అలాగే ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం పొందని గృహిణులకు ఇచ్చే ఆర్థిక సాయం రూ. 1000 నుంచి రూ.2,500కు పెంచుతామని తెలిపింది. అలాగే మత్స్యకారుల చిరకాల డిమాండ్‌కు అనుగుణంగా చర్యలు తీసుకుని వెనుకబడిన జాబితాలో చేరుస్తామని ప్రకటించడం ఓటర్లను ఆకర్షించాయి.

విజయంలో రంగసామి కీలకం
ఎన్‌డీఏ విజయానికి కేవలం కూటమి, సంక్షేమ పథకాలే కాదు. సీఎం రంగస్వామి నాయకత్వం కూడా కీలక పాత్ర పోషించింది. రంగసామికి ఉన్న క్లీన్ ఇమే ఎన్డీఏ గెలుపును మరింత సులభతరం చేసింది. అంతేకాకుండా ఆయనకు ప్రజల్లో ఉన్న ఆదరణ కూడా ఎక్కువే. హంగూ ఆర్భాటాలకు దూరంగా ఉంటూ సాధారణంగా జీవిస్తుంటారు. ఆయన అవివాహితుడు. ఆయనది సింపుల్ లైఫ్‌స్టైల్. తురచూ బైక్‌పై ప్రయణిస్తుంటారు. విద్యార్థులకు ఉదయం పూట రొట్టె, పాలు అందించే పథకం, సీనియర్ల సిటిజన్లకు పింఛన్ పెంపు, రైతులకు పథకాలు, విపత్తు సమయంలో సహాయం అందించడంతో జనంలో పేరొందారు. గ్రామీణ ఓటర్లతో ఆయనకు బలమైన బంధం కూడా ఉంది. 1990లో రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన రంగసామి మంత్రిగా, అత్యధికంగా నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఇప్పుడు ఈ విజయంతో ఐదోసారి సీఎంగా బాధ్యతలు చేపట్టనున్నారు. పలుమార్లు కీలక పదవులు చేపట్టడం, ప్రజల్లో ఉన్న ఇమేజ్ కారణంగా ఎన్‌డీఏ సర్కార్ విజయం సాధించింది. ఎన్నికల సమయంలో నిర్వహించిన సర్వేలో కూడా 6268శాతం మంది ఓటర్లు రంగసామి సీఎంగా ఉండాలని కోరుకోవడం గమనార్హం.

కాంగ్రెస్-డీఎంకే అలయన్స్ బలహీనత
ఇక కాంగ్రెస్ డీఎంకే అలయన్స్‌కు మరోసారి నిరాశ తప్పలేదు. మరోసారి రెండోస్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇండియా కూటమిలోని విభేదాలు అలయన్స్‌కు ప్రతికూలంగా మారాయి. ఆ ప్రతికూలతలు ఎన్డీఏ అనుకూలంగా మారినట్లు స్పష్టమవుతోంది. ఎన్డీఏ కూటమికి రంగసామి లాంటి బలమైన నేత సారథిగా ఉన్నారు. కానీ ఇండియా కూటమికి ఆ స్థాయిలో నాయకుడు లేకపోవడం అలయన్స్‌ను దెబ్బతీసింది. ఇన్నాళ్లు పుదుచ్చేరిలో కాంగ్రెస్‌కు పెద్దదిక్కుగా ఉన్న వి.నారాయణస్వామి ఈ ఎన్నికల్లో పోటీ చేయకపోవడం ఆ పార్టీకి భారీ ఎదురుదెబ్బ అని చెప్పాలి. అలాగే అంతర్గత విభేదాలు కూడా ఓటమికి కారణమయ్యాయి. ఈ ఎన్నికల్లో విజయ్‌కు చెందిన టీవీకే పోటీ చేయడం కూడా ఇండియా కూటమికి ప్రతికూలం అంశంగా మారింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటును టీవీకే చీల్చడం కాంగ్రెస్ కూటమి ఓటు బ్యాంకుకు గండిపడినట్లు తెలుస్తోంది. తద్వారా పుదుచ్చేరిలో ఎన్డీఏ కూటమి విజయం నల్లేరుమీద నడక

అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం

నియోజకవర్గాల పునర్విభజన - కీలక మార్పు
2023లో నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ద్వారా అసోంలోని మొత్తం 126 అసెంబ్లీ స్థానాల భౌగోళిక సరిహద్దులను మార్చారు. దీనివల్ల సీట్ల సంఖ్య 126గానే ఉన్నప్పటికీ, నియోజకవర్గాల పేర్లు, భౌగోళిక సరిహద్దులలో భారీ మార్పులు జరిగాయి. దాదాపు 23 పాత నియోజకవర్గాల పేర్లను రికార్డుల నుంచి తొలగించి, వాటిని పక్కన ఉన్న నియోజకవర్గాల్లో విలీనం చేశారు. ఈక్రమంలో ముస్లిం జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ముక్కలు చేసి, వేర్వేరు నియోజకవర్గాల్లో కలిపారు. దీనివల్ల గతంలో ఒకే చోట నిర్ణయాత్మక శక్తిగా ఉన్న ఆ వర్గం ఓటర్లు, ఇప్పుడు వేర్వేరు చోట్ల మైనారిటీలుగా మారిపోయారు. ముస్లిం ఓటర్లు ఎక్కువగా ఉన్న రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాలను కలిపి ఒకే నియోజకవర్గంగా మార్చారు. ఫలితంగా, గతంలో మూడు సీట్లలో గెలిపించగలిగే ఓటర్లు, ఇప్పుడు కేవలం ఒకే సీటుకు పరిమితమయ్యారు.గతంలో అసోంలో ముస్లిం ఓటర్లు దాదాపు 35 నియోజకవర్గాల్లో కింగ్ మేకర్లుగా ఉండేవారు. కొత్త విభజన తర్వాత ఆ సంఖ్య 24 25కు పడిపోయింది. దీనివల్ల ముస్లిం ఓటుబ్యాంకుపై ఆధారపడిన ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (AIUDF) వంటి పార్టీల బలం తగ్గి, బీజేపీ కూటమికి రాజకీయంగా లబ్ధి చేకూరింది.

కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్‌లకు చెక్
2021 అసోం ఎన్నికల్లో కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్ కలిసి పోటీ చేశాయి. అప్పట్లో కాంగ్రెస్ 29, ఏఐయూడీఎఫ్ 16 సీట్లు గెల్చుకున్నాయి. కానీ ఈసారి ఈ రెండు పార్టీలు పొత్తు పెట్టుకోకపోవడం బీజేపీకి కలిసొచ్చింది. కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ ఏఐయూడీఎఫ్‌ను ఒక మతతత్వ పార్టీగా అభివర్ణించారు. ఏఐయూడీఎఫ్‌తో పొత్తు పెట్టుకుంటే హిందూ ఓట్లు బీజేపీ వైపు మళ్లుతాయని, ఇది తమకు నష్టం కలిగిస్తుందని కాంగ్రెస్ భావించింది.ఇక ఇదే సమయంలో బీజేపీ మిత్రపక్షం అసోం గణ పరిషత్ (ఏజీపీ) ప్రకటించిన 26మంది అభ్యర్థుల్లో 13 మంది ముస్లింలే ఉండటం గమనార్హం. ఈ పరిణామం ఏకకాలంలో కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్ రెండింటికీ సవాల్ విసిరింది. దీంతో ముస్లిం మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్, ఏఐయూడీఎఫ్ మధ్య జరిగిన ఓట్ల చీలిక ఏజీపీ పార్టీకి కలిసొచ్చింది.

ఫలించిన పొత్తులు
అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధించడంలో పొత్తులు అత్యంత కీలక పాత్ర పోషించాయి. ముఖ్యంగా ప్రాంతీయ, గిరిజన వర్గాల ఓట్లు చీలకుండా చూడటంలో ఈ పొత్తుల వ్యూహం ఫలించింది. రాష్ట్రంలో ఎన్‌డీఏ కూటమి తరఫున బీజేపీతో పాటు అసోం గణ పరిషత్ (ఏజీపీ), బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీపీఎఫ్), రభా హసోంగ్ జౌతా మంచా (RHJM) కలిసి పోటీచేశాయి. అస్సామీ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే ఏజీపీ పార్టీతో పొత్తు ద్వారా స్థానిక అసోమీయుల ఓట్లను బీజేపీ తనవైపు తిప్పుకుంది. ఇక బోడోలాండ్ టెరిటోరియల్ రీజియన్ (BTR)లోని 15 స్థానాల్లో బీపీఎఫ్ పార్టీకి ఉన్న పట్టు బీజేపీకి పెద్ద ప్లస్ అయ్యింది. ఇక గిరిజన ప్రాంతాల్లో రభా హసోంగ్ జౌతా మంచా (RHJM) పార్టీ మద్దతు బీజేపీకి అదనపు బలాన్ని ఇచ్చింది. సీట్ల సర్దుబాటులో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో, 2026 మార్చిలో యునైటెడ్ పీపుల్స్ పార్టీ లిబరల్ (UPPL) అధ్యక్షుడు ప్రమోద్ బోరో తమ పార్టీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని ప్రకటించారు. దీంతో బీపీఎఫ్‌తో బీజేపీ చేతులు కలిపింది. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల్లో, స్థానిక పార్టీలతో పొత్తు పెట్టుకోవడం వల్ల 100కు పైగా సీట్లలో బీజేపీ కూటమి గట్టి పోటీ ఇవ్వగలిగింది.

కాంగ్రెస్‌కు టఫ్ ఫైట్
ఇక కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన కూటమిలో రైజోర్ దళ్, అసోం జాతీయ పరిషత్ (ఏజేపీ), సీపీఎం, సీపీఐ(ఎంఎల్), ఆల్ పార్టీ హిల్ లీడర్స్ కాన్ఫరెన్స్ ఉన్నాయి. కాగితంపై చూస్తే, కాంగ్రెస్ నేతృత్వంలోని ఆరు పార్టీల కూటమి చాలా బలంగా కనిపిస్తోంది. కానీ వీటిలో 5 పార్టీలకు గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం రెండే సీట్లు వచ్చాయి. వాటి ప్రభావం కొన్ని ప్రాంతాలకే పరిమితం, సంస్థాగత బలం చాలా తక్కువ. 2026 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అసోం కాంగ్రెస్‌కు పెద్ద దెబ్బ తగిలింది. సీనియర్ నాయకులు భూపేన్ బోరా (అసోం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు), ప్రద్యుత్ బోర్డోలోయ్ (సిట్టింగ్ నాగావ్ ఎంపీ) రాజీనామా చేసి బీజేపీలో చేరారు. కాంగ్రెస్ కూటమి ఓ వైపు బీజేపీ కూటమి నుంచి, మరోవైపు ఏఐయూడీఎఫ్ నుంచి టఫ్ ఫైట్‌ను ఎదుర్కొంది. ఈ అంశాలు కాంగ్రెస్ కూటమి ఓటమికి, బీజేపీ కూటమి గెలుపునకు దారితీశాయి.

సీఎం హిమంత ప్రజాదరణ
అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మకు ఉన్న వ్యక్తిగత ప్రజాదరణ బీజేపీకి ప్లస్ పాయింటుగా మారింది. ఆయన ఆశీర్వాద్ యాత్ర ద్వారా అన్ని వయసులు, అన్ని వర్గాల ప్రజలకు చేరువ అయ్యారు. రాష్ట్రంలో మౌలిక సదుపాయాల అభివృద్ధిలో సీఎం హిమంత ప్రభుత్వం పనితీరు ప్రజలకు స్పష్టంగా కనిపించింది. బీజేపీ సర్కారు సంక్షేమ పథకాలతో ప్రజలు కనెక్ట్ అయ్యారు. బంగ్లాదేశ్ నుంచి అసోంలోకి అక్రమ వలసలపై కొనసాగుతున్న తీవ్ర వ్యతిరేకత అనేది బీజేపీకి అడ్వాంటేజీగా మారింది. ఈ అంశాలను పోలింగ్ బూత్ స్థాయిలో ప్రజల వద్దకు చేరవేయడంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల సంస్థాగత యంత్రాంగం సక్సెస్ అయింది.

కేరళలో యూడీఎఫ్ కూటమికి పట్టం

ప్రభుత్వ వ్యతిరేకత
పదేళ్ల పాటు అధికారంలో ఉంటే సాధారణంగానే ప్రజల్లో ప్రభుత్వ వ్యతిరేకత ఉంటుంది. గత ఎన్నికల్లో అధికార మార్పిడి సంప్రదాయానికి చెక్ పెడుతూ రెండోసారి ఎల్‌డీఎఫ్ కూటమికి పట్టం కట్టారు కేరళ వాసులు. ఫలితంగా 2016 నుంచి ఇప్పటి వరకు దాదాపు పదేళ్లు పాలించారు. దీర్ఘకాలం అధికారంలో ఉండడంతో ఎల్‌డీఎఫ్ కూటమిపై ఉన్న ప్రభుత్వ వ్యతిరేకత యూడీఎఫ్ కూటమికి బాగా కలిసివచ్చింది. ఎన్నికల సమయంలోనే ఎల్‌డీఎఫ్‌పై ఓటర్లలో వ్యతిరేకత స్పష్టంగా కనిపించింది. మార్పు కావాలంటూ యూడీఎఫ్ బలంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లింది.

నిరుద్యోగం, జీవన వ్యయం పెరుగుదల, ఉద్యోగులకు జీతాల ఆలస్యం
ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ సమయంలో ప్రజల్లో నిరుద్యోగం, జీవన వ్యయం పెరుగుదల, ఉద్యోగులకు జీతాల ఆలస్యం లాంటివి తీవ్ర ప్రభావం చూపాయి. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం వంటి సమస్యలను ప్రతిపక్షం బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. ఉద్యోగులకు జీతాల ఆలస్యం ఇవ్వడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఎల్‌డీఎఫ్‌కు వ్యతిరేకంగానే ప్రచారం చేశారు.

మైనారిటీ ఓట్ల పోలరైజేషన్
కేరళలో ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా క్రైస్తవ, ముస్లిం ఓటర్ల వర్గాలే కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా ముస్లింల్లో మంచి పట్టు ఉన్న ముస్లిం లీగ్ (IUML) పార్టీ యూడీఎఫ్ కూటమిలో ఉండడంతో బాగా కలిసివచ్చింది. రెండు ప్రధాన పార్టీలు కలిసి పోటీ చేయడంతో ఓట్లు చీలకుండా జాగ్రత్తపడ్డారు. ఫలితంగా మెజార్టీ స్థానాల్లో యూడీఎఫ్ విజయాన్ని సాధించిందని విశ్లేషకులు అంటున్నారు.

వరుస ఎన్నికలతో యూడీఎఫ్‌లో జోష్
అసెంబ్లీ ఎన్నికల ముందు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా UDF అదరగొట్టింది. UDF బలమైన తిరుగుబాటు చేసి, అనేక పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గెల్చుకోవడం అసెంబ్లీ ఎన్నికలకు మరితం ఊపిచ్చింది. అంతకుముందు జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికల్లో కూడా యూడీఎఫ్ మెజారిటీ స్థానాలను కైవసం చేసుకుంది. ఇలా వరుస ఎన్నికల్లో విజయం సాధించిన కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి విజయం దిశగా అడుగులు వేసింది. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో కూర్చున్న యూడీఎఫ్ కూటమి ఈసారి ఎలాగైనా గెలవాలనే లక్ష్యంగా పనిచేసింది. అంతర్గత విభేధాలను పక్కకుపెట్టి అన్ని పార్టీలు సమన్వయంతో పనిచేశాయి.

మేనిఫెస్టో హామీలు, రాహుల్ గాంధీ ప్రచారం
కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ గెలుపులో మేనిఫెస్టో కీలక పాత్ర పోషించింది. సంక్షేమ హామీలతో పాటు పరిపాలన సంస్కరణలతో కూడిన మేనిఫెస్టోను రూపొందించింది. ఇందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు
ప్రయాణం, కళాశాలకు వెళ్లే బాలికలకు నెలకు రూ. 1,000 సహాయం, రూ. 3,000 సంక్షేమ పింఛను, కుటుంబానికి రూ. 25 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా, యువ పారిశ్రామికవేత్తలకు రూ. 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీలు ప్రజలను ఆకర్షించాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచారం కూడా కలిసివచ్చింది.

కరెంట్ అక్రమాలపై సీబీఐ!

కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ సమర్పించిన నివేదిక ఆధారంగా 9 నెలల క్రితం సీబీఐ విచారణను కోరిన రాష్ట్ర ప్రభుత్వం..తాజాగా విద్యుత్ రంగ నిర్ణయాలపై సైతం సీబీఐతో విచారణ జరిపించాలని నిర్ణయించడం గమనార్హం. మంత్రివర్గ భేటీ అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరితో కలిసి విలేకరులకు వివరాలను వెల్లడించారు.

కొనుగోళ్లు, నిర్మాణం పేరిట నిధుల దుర్వినియోగం

'తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఏర్పడిన విద్యుత్ సంక్షోభాన్ని అధిగమించడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ నుంచి 1000 మెగావాట్ల విద్యుత్ కొనుగోళ్లకు దీర్ఘకాలిక ఒప్పందం చేసుకుంది. అలాగే 4000 మెగావాట్ల యాదాద్రి, 1080 మెగావాట్ల భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..ఈ వ్యవహారాల్లో తీవ్ర అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ కోసం 2024 మార్చి 14న కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ చట్టం కింద జస్టిస్ ఎల్.నరసింహా రెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే సుప్రీం కోర్టు ఆదేశాలతో అదే ఏడాది జూలైలో ఆయన విచారణ నుంచి వైదొలిగారు.

ఆయన స్థానంలో జస్టిస్ లోకూర్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించగా, అదే ఏడాది అక్టోబర్‌లో ప్రభుత్వానికి 114 పేజీల నివేదికను సమర్పించారు. దీనిపై అడ్వకేట్ జనరల్ సూచనలు, సలహాలు తీసుకున్న ప్రభుత్వం.. తాజాగా మంత్రి వర్గ సమావేశంలో చర్చించింది. కాగా నిష్పాక్షిక దర్యాప్తు కోసం సీబీఐ విచారణ కోరాలని కేబినెట్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఉద్దేశపూరితంగా పక్క రాష్ట్రాల నుంచి విద్యుత్ కొనుగోళ్లు, విద్యుత్ కేంద్రాల నిర్మాణం పేరుతో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు..' అని మంత్రి పొంగులేటి ఆరోపించారు.

ఆదాయ వనరుల నివేదికపై చర్చ

'ఆదాయ వనరుల సమీకరణపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం సమర్పించిన నివేదికపై కేబినెట్ విస్తృతంగా చర్చించింది. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి 4 ఏళ్లు పూర్తి అయిన నేపథ్యంలో ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణ్యం సిఫారసుల మేరకు శాస్త్రీయ విధానంలో భూముల ధరలు, రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచాలని నిర్ణయించింది. ఈ నెల 26వ తేదీలోగా ఇందుకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేసి కొత్త ధరలు, చార్జీలను ప్రకటించాలని అధికారులను ఆదేశించింది.

పరిహారం రేట్లపై అసంతృప్తి

వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణలో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు ఇప్పుడు ప్రభుత్వం చెల్లించే పరిహారం రేట్లపై అసంతృప్తి ఉంది. మార్కెట్ ధరలతో పోలిస్తే ప్రభుత్వం నిర్ణయించిన భూముల పరిహారం ధరలు భారీగా వ్యత్యాసమున్నాయి. అందువల్ల శాస్త్రీయ పద్ధతిలో ఈ ధరలను సవరించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జిల్లాల్లో ఉండే మార్కెట్ విలువల రివిజన్ కమిటీలు అన్ని విషయాలను దృష్టిలో పెట్టుకుని విలువలను సవరించనున్నాయి.

హిల్ట్ పీ దరఖాస్తుదారులకు అవకాశం

రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచేలోపు హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ (హిల్ట్ పీ) కింద దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించేలా వెసులుబాటు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుంది. వారికి ఇప్పుడున్న భూముల ధరలే వర్తిస్తాయి..' అని మంత్రి చెప్పారు.

ఎన్డీడీబీకి నార్మాక్

'నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పాల సహకార సంస్థ (నార్మాక్)ను నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఎంఓయూను ఆమోదించింది. యాసంగిలో పండిన ధాన్యం, మక్కలను కొనుగోలు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రైతులు ఎవరూ అభద్రతకు లోనుకావద్దని సూచించింది. అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి యుద్ధ ప్రాతిపదికన ప్రతి జిల్లా నుంచి ఇన్‌చార్జి మంత్రి ఆధ్వర్యంలో పంట నష్టం అంచనాలను తెప్పించాలని ఆదేశించింది. 9 జిల్లాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్ల వద్ద సోలార్ పవర్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పైలెట్ పద్ధతిన 18 చోట్ల దాదాపు రూ.66.50 కోట్లతో 19 మెగావాట్ల సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

బకాయిల వసూళ్లకు ఓటీఎస్

-క్యూర్ పరిధిలోని గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్లకు వివిధ ప్రభుత్వ కార్యాలయాలు బకాయిపడిన పన్నుల వసూళ్లకు వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) వెసులుబాటు కల్పించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దాదాపు రూ.5,864 కోట్ల బకాయిలుండగా.. జరిమానాలు, వడ్డీలన్నీ మినహాయించి ఓటీఎస్ ద్వారా రూ.1686 కోట్లు వస్తాయని అంచనా వేసింది. హైదరాబాద్ జల మండలికి ప్రభుత్వ కార్యాలయాలు చెల్లించాల్సి ఉన్న నీటి బకాయిలపై వడ్డీలు, జరిమానాలు రద్దు చేయాలని నిర్ణయించింది. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ అజీజ్‌నగర్‌లో అధునాత కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు గాను 42 ఎకరాలను అప్పగించాలని తీర్మానించింది.

'స్కిల్స్' పరిధిలోకి ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు

-రాష్ట్రంలోని అన్ని ఐటీఐలు (అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్లు), పాలిటెక్నిక్‌లు, టీ శాట్‌ను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకువచ్చి, ఒకే గొడుగు కింద ఉంచాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించింది.

-ఖమ్మం జిల్లా కామేపల్లి వద్ద బుగ్గవాగు నుంచి లెఫ్ట్ ఫ్లడ్ ఫ్లో కాలువ నిర్మాణానికి ఆమోదం తెలిపింది..' అని పొంగులేటి తెలిపారు.

సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో కుంభకోణం..
రైతులకు నష్టమంటూ కేటీఆర్ విమర్శలు

రూ.1.60 లక్షల కోట్లు ఉన్న సంస్థ అయినప్పటికీ రైతులకు సమయానికి డబ్బులు ఇవ్వలేకపోతున్నదని విమర్శించారు. బియ్యం సరఫరాలో కూడా పెద్ద ఎత్తున అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు.

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

సిద్దిపేటలో తెలంగాణ భవన్

సిద్దిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల పక్షాన నిలబడటం లేదని అన్నారు. రైతుల సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

వివరణకు కేటీఆర్, హరీష్ రావు అభ్యర్థనలు

బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతుల సమస్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయకపోతే ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

సింగిల్ తెలంగాణ భవన్

పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ, కేడర్ బలోపేతానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని బలపరుస్తామని అన్నారు.

సింగిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో కుంభకోణం (సంక్షిప్తంగా)

సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌లో భారీ అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. ధాన్యం కొనుగోలు, నిల్వలు, పంపిణీలో అవకతవకలు జరిగాయని విమర్శలు వినిపిస్తున్నాయి.

బారామతిలో రికార్డ్ విజయం

ఈకబురు,:

మహారాష్ట్రలోని బారామతి అసెంబ్లీ ఉపఎన్నిక ఫలితాల్లో అజిత్ పవార్ సతీమణి, ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం) అభ్యర్థి సునేత్రా పవార్ కళ్లు చెదిరే విజయాన్ని నమోదు చేశారు. పుణె విమాన ప్రమాదంలో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ అకాల మరణం చెందడంతో ఖాళీ అయిన ఈ స్థానానికి జరిగిన ఉపఎన్నికలో ఆమె ఏకంగా 2,18,930 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. ఈ విజయం కేవలం బారామతి చరిత్రలోనే కాదు.. భారత ఎన్నికల చరిత్రలోనే ఓ అసెంబ్లీ అభ్యర్థి సాధించిన అతిపెద్ద మెజారిటీగా రికార్డు సృష్టించింది. గతంలో ఉత్తరప్రదేశ్‌లోని సాహిబాబాద్‌లో సునీల్ కుమార్ శర్మ పేరిట ఉన్న 2.14 లక్షల మెజారిటీ రికార్డును సునేత్రా పవార్ అధిగమించారు.

"ప్రపంచ దేశాల మధ్య శాంతికి వారధిగా మోదీ"

న్యూ డిల్లి మే 4, ఈకబురు, ;

నరేంద్ర మోదీ నాయకత్వం ప్రపంచ దేశాల మధ్య శాంతిని నెలకొల్పడంలో మరియు అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడంలో భారత ప్రధాని మోదీ కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రపంచ నాయకులు కొనియాడుతున్నారు. భారత్ ఇజ్రాయెల్ స్నేహం: ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ మరియు ఇజ్రాయెల్ దేశాలు కలిసి పోరాడుతాయని, భారత్ ఎప్పుడూ శాంతికి మద్దతుగా నిలుస్తుందని ఇజ్రాయెల్ రాయబారి పేర్కొన్నారు.

కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెర

ఈకబురు,న్యూ డిల్లి 4;

కేరళలో లెఫ్ట్ దేశంలో కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెరపడింది.డెమొక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డీఎఫ్) ఓటమితో,దేశంలో కమ్యూనిస్టుల అధికారపర్వానికి తెరపడింది.దశాబ్దాలపాటు దేశంలో ఏదో ఒక చోట అధికారంలో కొనసాగిన లెఫ్ట్ పార్టీలు, తమ చివరి కంచుకోటను కూడా కోల్పోయాయి. ఈ దారుణ పరిస్థితికి గల కారణాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం.

కేరళలో గత పదేళ్లపాటు సీపీఐ(ఎం) నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ అధికారంలో ఉంది. కానీ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో అది ఘోరంగా ఓటమి పాలైంది. దీనితో గత 49 ఏళ్లలో తొలిసారి ఏ రాష్ట్రంలోనూ కమ్యూనిస్టు పార్టీలు అధికారం లేని పరిస్థితి ఏర్పడింది. ఇది భారత రాజకీయాల్లో కమ్యూనిస్టులకు తీవ్రమైన గడ్డుకాలంగా స్పష్టంగా సూచిస్తోంది.

భారత్‌లో కమ్యూనిస్టుల ప్రస్థానం

భారతదేశంలో 1920 నుంచి కమ్యూనిస్ట్ భావజాలం మొదలైంది. 1925లో కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) అధికారికంగా స్థాపించబడింది. రష్యాలోని బోల్షివిక్ విప్లవ స్ఫూర్తితో ప్రారంభమైన కమ్యూనిస్టు పార్టీ, వలసవాద వ్యతిరేక పోరాటాల్లో కీలక పాత్ర పోషించింది. అయితే బ్రిటీష్ పాలకుల నిషేధాలు, అణచివేత ధోరణి వల్ల కమ్యూనిస్టులు అజ్ఞాతంలో పనిచేయాల్సి వచ్చింది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత చైనా, సోవియట్ యూనియన్ (ఆనాటి రష్యా) భావజాలాల మధ్య విభేదాలు వచ్చాయి. అంతేకాదు పార్లమెంటరీ వ్యవస్థపై కూడా కమ్యూనిస్టుల మధ్యభిన్నాభిప్రాయాల కారణంగా 1964లో పార్టీ చీలిపోయింది. అప్పుడే సీపీఐ (మార్క్సిస్ట్) ఆవిర్భవించింది.

లెఫ్ట్ పార్టీల స్వర్ణయుగం

కేరళ : ప్రపంచంలోనే మొదటిసారిగా ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన కమ్యూనిస్టు ప్రభుత్వం 1957లో కేరళలో ఈఎంఎస్ నంబూద్రిపాద్ నేతృత్వంలో ఏర్పడింది. అప్పటి నుంచి కేరళలో లెఫ్ట్ పార్టీల హవా అలా కొనసాగుతూనే వచ్చింది. యూడీఎఫ్ మధ్యలో పాలన కొనసాగించినప్పటికీ, 2016లో కేరళలో అధికారంలోకి వచ్చిన ఎల్‌డీఎఫ్ , 2021లోనూ తన పట్టును నిలుపుకుంది. ముచ్చటగా మూడోసారి కూడా విజయం సాధించాలని భావించినప్పటికీ, చుక్కెదురైంది.

బంగాల్ : 1977 నుంచి 2011 వరకు అంటే 34 ఏళ్లపాటు బంగాల్‌లో లెఫ్ట్ ఫ్రంట్ ఏకఛత్రాధిపత్యంగా పాలన కొనసాగించింది. భూ సంస్కరణలు చేపట్టి, గ్రామీణ పంచాయతీలను బలోపేతం చేసింది. అయినప్పటికీ పారిశ్రామిక రంగ వృద్ధి లేకపోవడం, సింగూరు, నందిగ్రామ్ వివాదాలు మొదలైనవి కమ్యూనిస్టుల పాలనపై విమర్శలు వెల్లువెత్తేలా చేశాయి. ఈ తరుణంలోనే 2011లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కమ్యూనిస్టులను చిత్తుగా ఓడించి అధికారంలోకి వచ్చింది. ఈ విధంగా బంగాల్‌లో కమ్యూనిస్టుల శకం ముగిసింది. గత 15 ఏళ్లపాటు బంగాల్‌లో మమతా బెనర్జీ పాలనే కొనసాగింది. ఈ 2026లో అక్కడ టీఎంసీ సర్కార్‌ను కూలదోసి బీజేపీ అధికారం దక్కించుకుంది. కమ్యూనిస్టులు ఏ మాత్రం ప్రభావం చూపలేకపోయారు.

త్రిపుర : ఈశాన్య భారత రాష్ట్రమైన త్రిపురలోనూ 25 ఏళ్లకు పైగా లెఫ్ట్ పాలన కొనసాగింది. అయితే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ దెబ్బకు కమ్యూనిస్టులు అధికారం కోల్పోయారు. ఇక ఆంధ్రప్రదేశ్, బిహార్, ఒడిశా లాంటి రాష్ట్రాల్లో గతంలో కమ్యూనిస్టులకు కొంత బలం ఉన్నప్పటికీ, అది క్రమంగా తగ్గుతూ వచ్చింది.

పాలమూరు నుంచే.. కవిత తొలి అడుగు

ఈకబురు,హైదరాబాద్ :

తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) పార్టీని స్థాపించిన తర్వాత ఆ పార్టీ అధినేత్రి, ఉద్యమ నాయకురాలు కల్వకుంట్ల కవిత పాలమూరు గడ్డ మీది నుంచే రాజకీయంగా మొదటి అడుగు వేయనున్నారు. పార్టీ స్థాపించిన తర్వాత జోగులాంబ అమ్మవారి ఆశీస్సులు తీసుకుని ముందుకు సాగుతానని ప్రకటించిన కల్వకుంట్ల కవిత అన్నట్టుగానే ఈనెల 8న ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి కృష్ణా జలాల సాధనకు శంఖారావం పూరించనున్నారు. 8న ఉదయం జోగులాంబ అమ్మవారిని దర్శనం చేసుకోనున్న కవిత అదే రోజు సాయంత్రం పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో ప్రతిపాదించిన కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరిగూడెం వద్ద బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.టీఆర్ఎస్ పార్టీ స్థాపించిన తర్వాత తన మొదటి ప్రాధాన్యతగా కృష్ణా జలాల సాధనకు శ్రీకారం చుట్టారు. ఈనెల 8న చౌదరిగూడెం వద్ద ''పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ'' నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు గడిచిన తర్వాత కూడా కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ వెనుకబడి ఉండటానికి పాలకుల లోపభూయిష్ట విధానాలే కారణమని పలు వేదికలపై నుంచి కవిత స్పష్టం చేశారు. కృష్ణా, గోదావరి నీళ్లను సమర్థవంతంగా వినియోగించుకుంటూ మన బీళ్లకు మళ్లించుకునేందుకు తమ వద్ద స్పష్టమైన విధానాలు ఉన్నాయని కూడా ప్రకటించారు. ఈ క్రమంలోనే కృష్ణా నీళ్ల సాధన కోసం ఉద్యమ కార్యాచరణ ప్రకటించే దిశగా అడుగులు వేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదట శంకుస్థాపన చేసిన పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు 11 ఏళ్లు గడిచిన తర్వాత కూడా 50 పనులు పూర్తి చేయకపోవడంపై ''జనంబాట'' కార్యక్రమంలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచి ప్రాజెక్టుకు సత్వర అనుమతులు సాధించడంతో పాటు పనులు వేగంగా పూర్తి చేయించడానికి ఉద్యమ ప్రణాళిక ప్రకటించే దిశగా కవిత అడుగులు వేస్తున్నారు. తెలంగాణకు హక్కుగా దక్కే ప్రతి చుక్క నీటిని మన బీడు భూములకు మళ్లించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

"పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ" పోస్టర్ ఆవిష్కరణ

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టులో రంగారెడ్డి జిల్లాకు నీళ్లు ఇచ్చే కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సహా మూడు ప్యాకేజీల పనులను 11 ఏళ్ల తర్వాత కూడా ప్రారంభించకపోవడంపై ఉద్యమానికి కవిత శ్రీకారం చుట్టారు. ఈనెల 8న కేపీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ సమీపంలోని చౌదరి గూడెం వద్ద భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకులు పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు సాధన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు నవీన్ ఆచారి, గొంగళ్ల రంజిత్ కుమార్, సయ్యద్ ఇస్మాయిల్, నరేశ్ ప్రజాపతి, ఎదురుగట్ల సంపత్ గౌడ్, సీమ రమేశ్, బుచ్చిబాబు, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ నియామకాలు తుది తీర్పునకు లోబడే..

ఈకబురు,హైదరాబాద్ న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) చేపట్టే నియామకాలు తమ తుది తీర్పునకు లోబడి ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దూరవిద్య ద్వారా పొందిన డిగ్రీల చెల్లుబాటు, తెలంగాణ వెలుపల ఉన్న విశ్వవిద్యాలయాల స్టడీ సెంటర్ల గుర్తింపునకు సంబంధించిన వివాదంపై దాఖలైన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్పి)పై జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియా ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను జూలై 29కి వాయిదా వేసింది. ఈలోగా జరిగే నియామకాలు కేసు తుది తీర్పునకు లోబడే ఉంటాయని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

2017 నోటిఫికేషన్‌లో ఆమోదం.. 2022లో తిరస్కరణ

రాష్ట్రానికి చెందిన ఎ. విజయచంద్రారెడ్డి తదితరులు టీఎస్‌పీఎస్సీకి వ్యతిరేకంగా ఎస్ఎల్పీ దాఖలు చేశారు. పిటిషనర్ల తరపు న్యాయవాది వాదిస్తూ 2014 రాష్ట్ర విభజనకు ముందు తెలంగాణలో ఏర్పాటైన ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీల స్టడీ సెంటర్ల ద్వారా విద్యార్థులు దూరవిద్యలో డిగ్రీలు పొందారని తెలిపారు. 2017లో టీఎస్‌పీఎస్సీ ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఆ సర్టిఫికెట్లను ఆమోదించారని.. కానీ 2022 నోటిఫికేషన్‌లో యూజీసీ నిబంధనల ప్రకారం తెలంగాణ వెలుపల ఉన్న వర్సిటీల పరిధిలోకి వస్తాయనే కారణంతో వాటిని తిరస్కరిస్తున్నారన్నారు.రాష్ట్ర విభజన నేపథ్యంలో ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని.. ఈ డిగ్రీల ఆధారంగా అభ్యర్థులకు అవకాశం కల్పించాలని వాదించారు. ఈ వాదనలపై సుప్రీం ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఒక రాష్ట్ర చట్టం కింద ఏర్పాటైన విశ్వవిద్యాలయం కేవలం ఆ రాష్ట్ర భౌగోళిక పరిధి లోపలే పనిచేయాలి. ఆ రాష్ట్ర సరిహద్దులు దాటి ఇతర ప్రాంతాల్లో స్టడీ సెంటర్లను నిర్వహించడానికి వీల్లేదు'అని యూజీసీ నిబంధనలు స్పష్టంగా చెబుతున్నాయని ధర్మాసనం గుర్తుచేసింది. దూరవిద్య ద్వారా పొందిన డిగ్రీలకు యూజీసీ లాంటి చట్టబద్ధమైన సంస్థల గుర్తింపు లేకుంటే ఆయా డిగ్రీలను విద్యాపరమైన అర్హతలుగా పరిగణించలేమని పేర్కొంది.అలాగే రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు గడిచిందని.. అలాంటప్పుడు 2017 నుంచి 2020 మధ్య విద్యార్థులు తెలంగాణలో ఉంటూ వేరే రాష్ట్ర వర్సిటీల స్టడీ సెంటర్లలో ఎలా ప్రవేశాలు పొందారని, వాటికి గుర్తింపు ఎలా ఉంటుందని ధర్మాసనం ప్రశ్నించింది. అయితే ప్రస్తుతానికి నియామక ప్రక్రియను నిలిపివేయబోమని.. కానీ నియామకాలన్నీ తమ తుది తీర్పునకు లోబడే జరుగుతాయని స్పష్టం చేస్తూ విచారణను వాయిదా వేసింది.

బంగాల్, అసోం, పుదుచ్చేరిలో
బీజేపీ ఘనవిజయం

ఈ-కబురు,న్యూ డిల్లి మే 4 ;

బంగాల్, అసోం, పుదుచ్చేరిలో బీజేపీ ఘనవిజయం సాధించడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ట్విట్టర్ వేదికగా అభినందనలు తెలిపారు. అలాగే కేరళలో గెలిచిన యూడీఎఫ్‌నకు, తమిళనాడులో ఘనవిజయం సాధించిన టీవీకే పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు.2026 బంగాల్ అసెంబ్లీ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి. ప్రజాశక్తి గెలిచింది. బీజేపీ సుపరిపాలన రాజకీయాలు విజయం సాధించాయి. బంగాల్‌లోని ప్రతి ఒక్కరికీ నేను తలవంచి నమస్కరిస్తున్నాను. మీరు బీజేపీకి అనుకూలంగా అద్భుతమైన తీర్పును ఇచ్చారు. అందుకే బంగాల్ ప్రజల కలలను, ఆకాంక్షలను నెరవేర్చడానికి మా పార్టీ సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేస్తుందని నేను హామీ ఇస్తున్నాను. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు, గౌరవాన్ని అందించే ప్రభుత్వాన్ని మేము అందిస్తాం. ఎన్నో ఏళ్లుగా కార్యకర్తలు చేసిన కృషి, పోరాటాలు లేకుంటే, ఇవాళ బంగాల్‌లో బీజేపీ సాధించిన ఈ రికార్డు సాధ్యమయ్యేది కాదు. వారందరికీ నేను సెల్యూట్ చేస్తున్నాను. ఎన్నో ఏళ్లుగా వారు క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేసి, అన్ని రకాల ప్రతికూలతలను అధిగమించి మా అభివృద్ధి జెండాను ప్రజల్లోకి తీసుకెళ్లారు. వారే మా పార్టీ బలం."

30 రంగాలకు చమురు పోటు

ప్రపంచంలోనే అతిపెద్ద ఇంధన సంక్షోభానికి కారణమైన పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమై రెండు నెలలు మించింది. సంప్రదింపులు కొనసాగుతున్నా.. ఉద్రిక్తతల తగ్గుముఖంపై అనిశ్చితి వీడటం లేదు. హర్మూజ్ జలసంధి మీదుగా సరకు రవాణాకు అంతరాయాలు కొనసాగుతున్నాయి. ఫలితంగా రవాణా, బీమా వ్యయాలు.. సరఫరా సమయాలు పెరుగుతున్నాయి. ముడిచమురు కొరత వల్ల సిరామిక్స్ దగ్గర నుంచి ఎఫ్ఎమ్‌సీజీ వరకు దాదాపు 30 రంగాలపై ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ప్రభావం పడుతోంది. ఎరువుల ఉత్పత్తి క్షీణిస్తోంది. విమానయాన సంస్థల ఆదాయాలుమార్జిన్లు పడిపోతున్నాయి. మనదేశ ముడి చమురు దిగుమతుల్లో 3550% హర్మూజ్ జలసంధి మీదుగానే వస్తుంటాయి. గల్ఫ్ దేశాల నుంచి ఇవి దిగుమతి అయ్యేవి. యుద్ధం ప్రారంభమయ్యాక రష్యా నుంచి ముడి చమురు సరఫరా మళ్లీ పెంచుకున్నా, రవాణాకు అధిక సమయం, వ్యయాలు అవుతున్నాయి. హర్మూజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలు ఏప్రిల్ మధ్యలో మెరుగుపడినా, యుద్ధానికి ముందు స్థాయుల్లో 14 శాతమే కావడం ఆందోళన కలిగించే అంశం. ఇంధన వనరుగానే కాకుండా... 6,000కి పైగా తయారీ ఉత్పత్తులకు కీలక ముడి పదార్థంగా ముడి చమురు ఉపయోగపడుతోంది. ఆరోగ్య సంరక్షణ (వైద్య ఉత్పత్తుల పాలీమర్లు), వ్యవసాయం (నైట్రోజన్ ఆధారిత ఎరువులు), సాంకేతికత (సర్క్యూట్ బోర్డు రెసిన్‌లు) వంటి పలు రంగాలు పెట్రోలియం ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నాయి. ఇంధన సంక్షోభం దీర్ఘకాలం కొనసాగితే, చాలా రంగాల ఆదాయాలు ప్రమాదంలో పడొచ్చు. సరఫరా అంతరాయాలతో వ్యయాలు పెరిగితే.. ద్రవ్యోల్బణం అధికమై, గిరాకీపై ప్రతికూల ప్రభావం పడొచ్చు. ఆర్థిక వృద్ధి నెమ్మదించేందుకూ ఇది దారి తీయొచ్చు.

ధరలు పెరుగుతూ.. గిరాకీ తగ్గుతూ

సహజవాయువు కొరత కారణంగా దేశీయంగా మార్చిలో ఎరువుల ఉత్పత్తి 2025 ఇదేనెలతో పోలిస్తే 24.6% క్షీణించిందని క్రిసిల్ విశ్లేషించింది. ఈ రంగాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వ జోక్యం అవసరమని సూచించింది. కొన్ని దేశాల గగనతల ఆంక్షలు, విమాన ఇంధన ధరల పెరుగుదల, రూపాయి విలువ క్షీణత వల్ల విమాన యాన సంస్థల నిర్వహణ మార్జిన్‌లు మూడింట ఒక వంతు కంటే ఎక్కువగా తగ్గే అవకాశం ఉంది. ఎల్ఎన్‌జీ, ప్రొపేన్‌పై అధికంగా ఆధారపడిన సిరామిక్స్ రంగంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం పడుతోంది. ఈ రంగ ఆదాయాల్లో 35%, నిర్వహణ మార్జిన్‌లో 50% క్షీణత ఉండొచ్చన్నది అంచనా. ఇంధన, ముడి సరకు ఖర్చులు పెరగడం వల్ల సిమెంట్, పాలీవినైల్ క్లోరైడ్ పైపులు, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు లాభాల మార్జిన్లలో ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. సిమెంటు తయారీ కంపెనీల వ్యయాల్లో 15% వాటా ఇంధనానిదే. బొగ్గు వైపునకు మారడం, బలమైన బ్యాలెన్స్ షీట్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఈ ప్రభావాన్ని సిమెంటు కంపెనీలు కొంత తగ్గించుకోవచ్చు. ద్రవ్యోల్బణం అధికమై, వినియోగదారు సెంటిమెంటు బలహీనపడితే ఎఫ్ఎమ్‌సీజీ, ద్విచక్ర వాహనాలు, కార్ల అమ్మకాలపై ప్రతికూల ప్రభావం ఉండొచ్చు. తగ్గిన డిమాండు, పెరుగుతున్న ఖర్చులకు తగ్గట్లుగా స్థిరాస్తి, ఆతిథ్య రంగాలు సిద్ధమవుతున్నాయి. రంగులు, రహదారులు, వంతెనలు, టైర్ల పరిశ్రమల ఆదాయాలూ నెమ్మదించొచ్చు. ఈ

పరిశ్రమల్లో తారు, సింథటిక్ రబ్బరు వంటి ముడి చమురుతో ముడిపడిన ముడి పదార్థాలు వాడుతుండటం, రిఫ్రిజరెంట్ వాయువుల ధర పెరగడం ఇందుకు కారణం.

భారత్‌కు సవాలే...

ప్రత్యామ్నాయ విపణుల నుంచి ఇంధన సరఫరా పెంచుకునేందుకు భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నా.. చమురు ధర అధికంగా ఉండటం, సరకు రవాణా సమయం వ్యయాలు బీమా ఛార్జీలు పెరగడం, ఆయిల్ ట్యాంకర్ల కొరత, షిప్పింగ్, ట్రాన్సిట్ వ్యయాలు అధికం కావడం ఇబ్బంది పెడుతున్నాయి. ఇప్పటివరకు పెట్రోల్, డీజిల్ రిటెయిల్ ధరలను ప్రభుత్వం పెంచనందున.. ప్రభుత్వ రంగ చమురు విక్రయ సంస్థలే నష్టపోతున్నాయి. ఇకపై కొంత భారాన్ని ప్రజలకు మళ్లించే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెట్రో ధరల పెంపును కొట్టేయలేమని కేంద్రప్రభుత్వం సంకేతాలు ఇవ్వడం ఇందుకు నిదర్శనం. పెట్రో ధరలు పెరిగితే, ఆ ప్రభావం సేవలు ఉత్పత్తుల ధరల రూపేణ వినియోగదార్లకు అదనపు భారం అవుతుంది.

స్వల్పంగా పెరిగిన తయారీ రంగ వృద్ధి

దిల్లీ: భారత తయారీ రంగ వృద్ధి ఏప్రిల్‌లో స్వల్పంగా పెరిగింది. కొత్త ఆర్డర్ల రాక ఇందుకు తోడ్పడింది. తయారీ రంగ పనితీరును అంచనా వేసే హెచ్ఎస్‌బీసీ ఇండియా తయారీ పర్చేజింగ్ మేనేజర్స్ సూచీ (పీఎంఐ) మార్చిలో 53.9 పాయింట్ల వద్ద ఉండగా.. ఏప్రిల్‌లో 54.7 పాయింట్లకు పెరిగింది. గత నాలుగేళ్లలోనే తయారీ రంగ వృద్ధిలో ఇది రెండో కనిష్ఠ పెరుగుదల కావడం గమనార్హం. పీఎంఐ పరిభాష ప్రకారం.. సూచీ 50 పాయింట్ల ఎగువన ఉంటే ఆ రంగంలో వృద్ధి ఉన్నట్లు, 50 పాయింట్ల దిగువన ఉంటే క్షీణతగాను పరిగణిస్తారు. 'అమ్మకాలు, ఉత్పత్తికి ప్రకటనలు, గిరాకీలో స్థిరత్వం తోడ్పడ్డాయి. అయితే పోటీ పరిస్థితులు, పశ్చిమాసియా యుద్ధం, కొటేషన్లను ఆమోదించడానికి క్లయింట్లు విముఖత చూపడం లాంటివి తయారీ రంగ వృద్ధికి అవరోధంగా నిలిచాయ'ని సర్వే తెలిపింది. ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతల ప్రతికూలతలు ద్రవ్యోల్బణం రూపంలో ప్రభావం చూపాయని హెచ్ఎస్‌బీసీ ఇండియా ముఖ్య ఆర్థికవేత్త ప్రంజుల్ భండారి తెలిపారు.

మేఘా ఇంజినీరింగ్ నుంచి జీఈ వెర్నోవాకు ఆర్డరు

దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లోని ఎగువ సీలేరు జలవిద్యుత్ కేంద్రం కోసం 9 పంప్డ్ స్టోరేజ్ యూనిట్లను సరఫరా చేసేందుకు మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ (ఎంఈఐఎల్) నుంచి ఆర్డరు పొందినట్లు అమెరికా సంస్థ జీఈ వెర్నోవా ప్రకటించింది. ఆర్డరులో భాగంగా 150 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 9 పంప్డ్ స్టోరేజ్ యూనిట్లను జీఈ వెర్నోవా సరఫరా చేయనుంది. 1.35 గిగావాట్ల సామర్థ్యంతో దేశంలోని అతిపెద్ద పంప్డ్ స్టోరేజ్ జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో ఎగువ సీలేరు ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు 2030కి పూర్తికావొచ్చని అంచనా. ఈ యూనిట్ల డిజైన్ ఇంజినీరింగ్, తయారీ, టెస్టింగ్, సరఫరా, రవాణా, నియంత్రణ, నిర్వహణ బాధ్యతలను వెర్నోవా చేపట్టనుంది. ప్రస్తుతం ఎంఈఐఎల్‌కు చెందిన కుందా జల విద్యుత్ కేంద్రం కోసం కూడా జీఈ వెర్నోవా నాలుగు 125 మెగావాట్ల యూనిట్లను సరఫరా చేస్తోంది. ఈ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు గ్రిడ్ స్థిరీకరణకు, పునరుత్పాదక ఇంధన వనరుల సమతుల్యతను కాపాడటానికి కీలకమని కంపెనీ పేర్కొంది.

చిన్న ఎన్‌బీఎఫ్‌సీలకు ఆర్‌బీఐ ఊరట

డిపాజిట్లు సేకరించని చిన్న ఎన్‌బీఎఫ్‌సీలకు (బ్యాంకింగ్‌యేతర ఆర్థిక సంస్థలు) రిజిస్ట్రేషన్, రిజర్వ్ ఫండ్ నిబంధనల నుంచి మినహాయింపునిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. జూలై 1 నుంచి ఇది అమల్లోకి వస్తుంది. రూ. 1,000 కోట్ల కన్నా తక్కువ అసెట్స్ ఉన్నవి, ప్రజా ధనాన్ని తీసుకోని ఎన్‌బీఎఫ్‌సీలు ఈ జాబితాలో ఉంటాయి.

ప్రస్తుతం టైప్ 1 ఎన్‌బీఎఫ్‌సీలుగా నమోదు చేసుకున్న సంస్థలు, మినహాయింపు పొందడానికి 2026 డిసెంబర్ 31 వరకు డీరిజిస్ట్రేషన్ కోసం ఆర్‌బీఐకి దరఖాస్తు చేసుకోవచ్చు. సాధారణంగా ఆర్‌బీఐ యాక్ట్ 1934లోని సెక్షన్ 45ఐఏ ప్రకారం ఎన్‌బీఎఫ్‌సీలు చట్టప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటోంది. అలాగే రిజర్వ్ ఫండ్‌ని ఏర్పాటు చేసి, తమ నికర లాభాల్లో 20 శాతం మొత్తాన్ని ప్రతి సంవత్సరం దానికి బదలాయించాల్సి ఉంటోంది.

ఎన్నికల ఫలితాలు మెప్పించాయ్

దేశంలోని 5 రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో మూడింటిని కేంద్రంలోని ఎన్‌డీఏ పార్టీలు గెలుచుకోవడంతో మదుపర్ల సెంటిమెంట్ బలపడింది. బ్లూచిప్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించడమూ కలిసొచ్చింది. అయితే డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 39 పైసలు తగ్గి జీవనకాల కనిష్ఠమైన 95.23 వద్ద ముగియడంతో, సూచీల లాభాలు పరిమితమయ్యాయి. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు ధర 5.05% పెరిగి, 113.60 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో దక్షిణ కొరియా, హాంకాంగ్ సూచీలు లాభపడ్డాయి. జపాన్ మార్కెట్ పని చేయలేదు. ఐరోపా మార్కెట్లు ప్రతికూలంగా కదలాడాయి.

బీఎస్ఈలోని నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.3.95 లక్షల కోట్లు పెరిగి, రూ.467.24 లక్షల కోట్లకు చేరింది.

సెన్సెక్స్ ఉదయం 77,257.27 పాయింట్ల (క్రితం ముగింపు 76,913.50) వద్ద సానుకూలంగా ప్రారంభమైంది. ఒక దశలో 77,910.75 పాయింట్ల గరిష్ఠ స్థాయికి చేరినా, 76,939.54 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకినా.. చివరకు 355.90 పాయింట్ల లాభంతో 77,269.40 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 సైతం 121.75 పాయింట్లు పెరిగి 24,119.30 పాయింట్ల వద్ద ముగిసింది. ఇంట్రాడేలో ఈ సూచీ 24,290.2024,004.75 పాయింట్ల మధ్య కదలాడింది.

సెన్సెక్స్ 30 షేర్లలో 22 లాభపడ్డాయి. అదానీ పోర్ట్స్ 5.30%, హెచ్‌యూఎల్ 2.60%, రిలయన్స్ ఇండస్ట్రీస్ 2.24%, ఎల్ అండ్ టీ 2.18%, ఎటర్నల్ 2.09% పెరిగాయి. భారతీ ఎయిర్‌టెల్ 3.14%, కోటక్ మహీంద్రా బ్యాంక్ 2.82%, టీసీఎస్ 1.73%, ఐటీసీ 1.25%, ఇన్ఫోసిస్ 1.11% చొప్పున నష్టపోయాయి. రంగాల వారీ సూచీలకొస్తే స్థిరాస్తి, సేవలు, భారీ యంత్ర పరికరాలు, పారిశ్రామిక, ఆరోగ్య సంరక్షణ, యుటిలిటీస్ సూచీలు రాణించాయి. ఐటీ, పీఎస్‌యూ బ్యాంక్ సూచీలు డీలా పడ్డాయి. బీఎస్ఈలో 2,607 షేర్లు సానుకూలంగా, 1,735 షేర్లు ప్రతికూలంగా ముగిశాయి. 216 షేర్లలో ఎలాంటి మార్పు లేదు.

బీహెచ్ఈఎల్ లాభం హైజంప్

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ ఇంజనీరింగ్, తయారీ దిగ్గజం భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ (బీహెచ్ఈఎల్) గత ఆర్థిక సంవత్సరం (2025-26) చివరి త్రైమాసికంలో పటిష్ఠ ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి (క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 2.5 రెట్లు ఎగసి రూ. 1,290 కోట్లను అధిగమించింది. ప్రధానంగా విద్యుత్ ఉపకరణాల విభాగం జోరు ఇందుకు సహకరించింది. అంతక్రితం ఏడాది (2024-25) ఇదే కాలంలో కేవలం రూ. 504 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 1.40 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం సైతం రూ. 9,143 కోట్ల నుంచి రూ. 12,554 కోట్లకు జంప్‌చేసింది. దీనిలో విద్యుత్ విభాగం టర్నోవర్ రూ. 9,510 కోట్లకు బలపడింది. అంతక్రితం క్యూ4లో రూ. 6,192 కోట్లు మాత్రమే నమోదైంది. ఇక మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి బీహెచ్ఈఎల్ నికర లాభం మూడు రెట్లు వృద్ధిచెంది రూ. 1,600 కోట్లను దాటింది. 2024-25లో కేవలం రూ. 534 కోట్ల లాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 28,805 కోట్ల నుంచి రూ. 34,590 కోట్లకు పుంజుకుంది. దీనిలో విద్యుత్ ఉపకరణాల టర్నోవర్ రూ. 20,937 కోట్ల నుంచి రూ. 25,407 కోట్లకు పురోగమించింది. ఫలితాల నేపథ్యంలో బీహెచ్ఈఎల్ షేరు బీఎస్ఈలో 7 శాతం జంప్‌చేసి రూ. 377 వద్ద ముగిసింది. ఒక దశలో రూ. 399కు దూసుకెళ్లి 52 వారాల గరిష్ఠాన్ని తాకింది.

ఏప్రిల్‌లో యూపీఐ ద్వారా 2,235 కోట్ల లావాదేవీలు: డీఎఫ్ఎస్

దిల్లీ: యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా ఏప్రిల్‌లో సుమారు 2,235 కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఆర్థిక సేవల విభాగం (డీఎఫ్ఎస్) తెలిపింది. 2025 ఏప్రిల్‌లో నమోదైన 1,779 కోట్ల లావాదేవీలతో పోలిస్తే ఈ సంఖ్య 25% ఎక్కువ. ఈ ఏడాది మార్చిలో రికార్డు స్థాయిలో 2,264 కోట్ల యూపీఐ లావాదేవీలు జరిగాయి. ఫిబ్రవరిలో ఈ సంఖ్య 2,039 కోట్లుగా ఉంది. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న మొత్తం డిజిటల్ లావాదేవీల్లో యూపీఐ లావాదేవీల వాటానే సుమారు 85%గా ఉంటోంది. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయంగానూ యూఐపీ లావాదేవీల ప్రభావం కనిపిస్తోంది. ఇప్పటికే ఎనిమిది దేశాల్లో యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్, ఖతార్‌లో యూపీఐ లావాదేవీల సదుపాయం అందుబాటులో ఉంది.

మరిన్ని రంగాల్లోకి శ్రేయాస్ గ్రూప్

స్పోర్ట్స్, ఈవెంట్స్, స్థిరాస్తి, మీడియా రంగాల్లో మరింతగా విస్తరిస్తున్నట్లు శ్రేయాస్ గ్రూప్ ప్రకటించింది. దేశంలో గత 15 ఏళ్లలో 5,000కు పైగా ఈవెంట్లు, 2,500 సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించిన అనుభవం తమకుందని శ్రేయాస్ గ్రూప్ వ్యవస్థాపకులు జి.శ్రీనివాసరావు తెలిపారు. కార్పొరేట్ ఎంగేజ్‌మెంట్, వారాంతపు వ్యవసాయ అనుభవం, గ్రామ పర్యటనలు, సామాజిక వేడుకల వంటివీ నిర్వహిస్తామని.. ఇందుకోసం గ్రామాలు, పట్టణాల్లో ఔత్సాహిక వాణిజ్యవేత్తలను భాగస్వాములుగా చేసుకుంటామని వివరించారు.

అది నాకు రాసి పెట్టి ఉంది!

హిందీ ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రాల్లో 'కల్ హో నా హో' ముందు వరుసలో ఉంటుంది. బాలీవుడ్ అగ్రహీరో షారుక్ ఖాన్, సైఫ్ అలీఖాన్, ప్రీతి జింటా తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ రొమాంటిక్ డ్రామాలో నైనా పాత్రలో కనిపించి కుర్రకారుని అలరించింది ప్రీతి. కానీ ఈ పాత్రను మొదట్లో కరీనా కపూర్‌కు ఆఫర్ చేశారట. కొన్ని కారణాల వల్ల ఆమె దీంట్లో భాగం కాకపోవడంతో.. ఆ పాత్రలో ప్రీతిని తీసుకుందట చిత్రబృందం. దీనిపై అప్పట్లోనే ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రీతి స్పందిస్తూ.. "మీరు ఓ షాప్‌కి వెళ్లి ఒక జీన్స్ ప్యాంట్‌ను వేసుకొని చూస్తారు. అది మీకు సరిగ్గా సరిపోతుంది. కానీ దాన్ని మీరు కొనకపోతే.. అది మీ జీన్స్ కాదని అర్థం. ఆ తర్వాత వచ్చే వ్యక్తి వాటిని వేసుకొని చూసి, కొనుగోలు చేసుకుంటే అవి ఆ వ్యక్తికే చెందినవి అవుతాయి. ఇది కూడా అంతే.. కరీనా మొదటి ఎంపికే అయినా.. అది నాకు రాసి పెట్టి ఉంది కాబట్టి 'కల్ హో నా హో'లో నటించాను" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది.

'ఆర్‌సీ 17' సెట్స్ పైకి అప్పుడే!

కథానాయకుడు రామ్‌చరణ్ 'పెద్ది' సినిమాని ఇప్పటికే పూర్తి చేశారు. ఇది జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీంతో ఇప్పుడు అందరి చూపు ఆయన తదుపరి చిత్రంపై పడింది. 'ఆర్‌సీ17' వర్కింగ్ టైటిల్‌తో సెట్స్‌పైకి వెళ్లనున్న ఆ సినిమాకి సుకుమార్ దర్శకత్వం వహించనున్న సంగతి తెలిసిందే. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇప్పటికే ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ఓ కొలిక్కి వచ్చాయని.. సుకుమార్ దీనికి తుది మెరుగులు దిద్దడంలో తలమునకలై ఉన్నారని తెలిసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా ఈ సినిమా చిత్రీకరణకు సంబంధించి ఓ ఆసక్తికర కబురు బయటకొచ్చింది. ఈ కొత్త చిత్రాన్ని జులైలో పట్టాలెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మైత్రీకి చెందిన నిర్మాతల్లో ఒకరైన చెర్రీ వెల్లడించారు. 'రంగస్థలం' విజయం తర్వాత చరణ్ సుక్కు కలయికలో రానున్న రెండో చిత్రం కావడంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. దీనికి తగ్గట్లుగానే ఈసారి సుకుమార్ తనదైన శైలిలో మరో శక్తిమంతమైన మాస్ యాక్షన్ కథను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది.

దీపాల వెలుగుల్లో.. అవని మెరుపులు

కథానాయకుడు చిరంజీవి.. దర్శకుడు వశిష్ఠ కలయికలో రూపొందిన చిత్రం 'విశ్వంభర'. యూవీ క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మించారు. త్రిష కథానాయిక. సోమవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమా నుంచి తన లుక్‌ను విడుదల చేశారు. అందులో త్రిష దీపాలతో నిండిన పల్లెం పట్టుకుని చిరునవ్వులు చిందిస్తూ కనిపించింది. ఈ చిత్రంలో ఆమె అవని అనే పాత్రలో కనిపించనున్నట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన ఈ సోషియో ఫాంటసీ చిత్రం ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. నిర్మాణానంతర పనులు తుది దశకు చేరుకున్నాయి. త్వరలోనే విడుదల తేదీపై స్పష్టత ఇవ్వనున్నారు. ఇందులో ఆషికా రంగనాథ్ మరో నాయికగా నటించగా.. మౌని రాయ్ ప్రత్యేక గీతంలో ఆడిపాడారు. కునాల్ కపూర్ కీలక పాత్ర పోషించారు. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి ఎంఎం కీరవాణి సంగీతమందించగా.. భీమ్స్ ప్రత్యేక గీతానికి స్వరాలు సమకూర్చారు

త్రిష.. ఇది నీకు బెస్ట్ బర్త్ డే.. యూనివర్స్ గిఫ్ట్ ఇచ్చింది

నటి త్రిషకు సోషల్ మీడియా వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అభిమానులు, సెలబ్రిటీలు ఆమెతో దిగిన ఫొటోలను పంచుకుంటూ విషెస్ తెలుపుతున్నారు. ఈ నేపథ్యంలో నటి వరలక్ష్మి శరత్‌కుమార్ పెట్టిన స్టోరీ అందరినీ ఆకట్టుకుంటోంది. 'హ్యాపీ బర్త్‌డే బేబీ.. బహుశా నీకు ఇది బెస్ట్ బర్త్‌డే. లవ్ యూ..' అని వరలక్ష్మి తన ఇన్‌స్టా స్టోరీలో విషెస్ చెప్పారు. ఈ పోస్ట్‌ను త్రిష (Trisha) రీషేర్ చేశారు.

యూనివర్స్ నీకు గొప్ప గిఫ్ట్ ఇచ్చింది: మంచు లక్ష్మి

నటి మంచు లక్ష్మి కూడా త్రిషకు శుభాకాంక్షలు తెలిపారు. ఎక్స్‌లో పోస్ట్ పెట్టిన ఆమె.. యూనివర్స్ బెస్ట్ గిఫ్ట్ ఇచ్చిందని పేర్కొన్నారు. ''ఎప్పుడూ అందంగా, హుందాగా ఉండే త్రిషకు పుట్టినరోజు శుభాకాంక్షలు. సెలబ్రేట్ చేసుకోవడానికి ఇంతకు మించినరోజు ఏముంటుంది. ఈ భారీ విజయంతో యూనివర్స్ మీకు బెస్ట్ గిఫ్ట్ ఇవ్వాలని నిర్ణయించుకుంది. డబుల్ సెలబ్రేషన్స్ చేసుకోండి. ఈ రోజును అద్భుతంగా ఎంజాయ్ చెయ్ డార్లింగ్'' అంటూ హార్ట్ ఎమోజీలను జోడిస్తూ మంచు లక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు.

ఇక నేడు తన పుట్టినరోజు సందర్భంగా త్రిష తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం టీవీకే అధినేత విజయ్ (Vijay) ఇంటికి వెళ్లి సెలబ్రేషన్స్‌లో పాల్గొన్నారు. మరోవైపు ఆమె పుట్టినరోజు సందర్భంగా విశ్వంభర, కరుప్పు మూవీ టీమ్స్ ప్రత్యేక పోస్టర్‌లు విడుదల చేశాయి.

సినిమాని తలపించే విజయం

తొలిసారి ఎన్నికల బరిలో దిగిన టీవీకే పార్టీ తమిళనాట ప్రభంజనం సృష్టించింది. అత్యధిక స్థానాల్ని కైవసం చేసుకున్న పార్టీగా అవతరించింది. దీంతో ఈ అసాధారణ విజయం పట్ల ఆ పార్టీ అధినేత, కథానాయకుడు విజయ్‌కు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు తెలుగు సినీతారలు. దీనిపై కథానాయకుడు చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ''ప్రియమైన విజయ్.. తొలి ఎన్నికల్లోనే ఇంతటి అద్భుతమైన విజయాన్ని అందుకున్నందుకు మీకు హృదయపూర్వక అభినందనలు'' అని పోస్ట్ చేశారు. ప్రజలు విజయ్‌పై ఉంచిన విశ్వాసాన్ని ఈ ఎన్నికల ఫలితాలు ప్రతిబింబించాయని.. ఈ విజయం తమిళనాడుకు అర్థవంతమైన ప్రగతిగా పరిణమిస్తుందని తాను దృఢంగా విశ్వసిస్తున్నట్లు మహేశ్‌బాబు తెలిపారు. కేవీఎన్ ప్రొడక్షన్ అధినేత, విజయ్ చివరి చిత్రం 'జన నాయగన్' నిర్మాత వెంకట్ కే నారాయణ ట్విటర్ వేదికగా స్పందిస్తూ.. ''దళపతి విజయ్ అన్ని అడ్డంకుల్ని దాటుకుని చారిత్రక విజయం సాధించార''ని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా 'జన నాయగన్' పోస్టర్‌ని పంచుకున్నారు. ''బలహీనవర్గం నుంచి వచ్చినవాళ్లు విజయం సాధించడమనేది ఎప్పుడూ నిజమైన సినిమా లాంటిదే. బహుశా ఇదేనేమో రాజకీయమంటే. తమ నిర్ణయాన్ని స్పష్టంగా చాటిచెప్పిన తమిళనాడు ప్రజలకు భవిష్యత్తులో గొప్ప శుభాలు కలగాలని ఆశిస్తున్నా'' అని హీరో నాని ఎక్స్‌లో పేర్కొన్నారు. అలాగే కథానాయకులు వెంకటేశ్, రవితేజ, రామ్‌చరణ్, విజయ్ దేవరకొండ, రష్మిక తదితర తారలు సామాజిక మాధ్యమాల ద్వారా విజయ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఎంజీఆర్ ఎన్టీఆర్ ప్రభంజనాన్ని విజయ్ స్ఫురణకి తెచ్చారు: బాలకృష్ణ

నటుడు తలచుకుంటే చరిత్రను తిరగరాయగలడని తమిళనాట ఎంజీఆర్, తెలుగునాట నందమూరి తారక రామారావు నిరూపించారని.. మళ్లీ ఆ ప్రభంజనాన్ని సోదరుడు విజయ్ స్ఫురణకి తెచ్చారని కథానాయకుడు నందమూరి బాలకృష్ణ అన్నారు. తమిళనాడు ఎన్నికల్లో ఆయన సాధించిన విజయం పట్ల అభినందనలు తెలుపుతూ.. బాలయ్య సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ పెట్టారు. అలాగే పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిల్లో విజయం సాధించిన బీజేపీ, ఎన్డీయే కూటమి పార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ, అమిత్ షాల సారథ్యంలోనే నూతన భారత నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు.

అలాంటి అమ్మాయిలు ఈ కాలంలో ఉండరేమో!

ఏది సరైనది.. ఏది తప్పు అనేది తెలుసుకోవడం వేరు.. వ్యక్తిగతంగా నిర్ణయాలు తీసుకోవడం వేరని అంటోంది బాలీవుడ్ కథానాయిక కాజోల్. 90ల కాలంలో ఎన్నో ప్రేమకథలతో ప్రేక్షకుల్ని అలరించిన నాయిక ఈమె. గతేడాది 'మా', 'సర్జమీన్' లాంటి చిత్రాలతో తెరపై సందడి చేసిన ఈ తార.. ఈ మధ్య ఓటీటీ వేదికగానూ అలరిస్తోంది. అవసరమైనప్పుడు పలు సందర్భాల్లో సినిమాలే కాకుండా తన వ్యక్తిగత జీవితం గురించి కూడా మాట్లాడే కాజోల్.. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొని జెన్ జీకి సంబంధించి కొన్ని ఆసక్తికర విశేషాల్ని పంచుకుంది.

''జెన్ జీ పిల్లల పెంపకం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. ఈతరానికి చెందిన నా కుమార్తె నైసాను పెంచడంలో నేను ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ఆమెకు అప్పుడు 12ఏళ్లు ఉంటాయి. మేమిద్దరం పోట్లాడుకునేవాళ్లం.. లాజిక్ లేకుండా వాదించుకునేవాళ్లం. దాదాపు మూడేళ్ల పాటు మేము ఇలాగే ఉన్నాం. మా మధ్య కేవలం పోట్లాటలే ఉండేవి. పిల్లలతో గొడవ పడటం వల్ల సమస్య పరిష్కారం కాదని తెలుసుకున్నా. పెద్దదానిగా, తల్లిగా నేనే ఒక అడుగు వెనక్కి వేసి ఆమెతో పోట్లాడకూడదని నిర్ణయించుకున్నా. ఆమెతో మాట్లాడటం కంటే తను చెప్పేది వినడం మొదలు పెట్టాను. పిల్లలకు మనం ఇచ్చే అతి పెద్ద బహుమతి స్పేస్. ఆమెకు మాట్లాడే అవకాశం ఇచ్చి.. నేను ఓపికగా వినడం వల్ల మా మధ్య దూరం తగ్గింది. అదే అతి పెద్ద మార్పు తీసుకొచ్చింది. తల్లిగా నేను నేర్చుకున్న పాఠం ఇదే''.

వాళ్ల ప్రపంచమే వేరు

''ప్రస్తుతం యువత తమకు ఏం కావాలో నిర్ణయించుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు. ఎక్కువ సమాచారం అందుబాటులో ఉండటం వల్ల వారికి నిజంగా ఏమి కావాలో తెలుసుకోవడం కష్టం ఉంది. మా తరం వారు తక్కువ సాంకేతికత మధ్య పెరిగారు. సొంతంగానే నిర్ణయాలు తీసుకునే వాళ్లం. అంటే ఇప్పుడు ఆన్‌లైన్‌లోనూ, ఇతర మార్గాల ద్వారా అన్ని విషయాల్ని తెలుసుకుంటున్నారు. నాకేమనిపిస్తుందంటే.. ఈరోజుల్లో జెన్‌జీ వాళ్ల దగ్గర ఎంత సమాచారం ఉందంటే వాళ్లు అందులో ఈదుతున్నట్లుగా ఉంది. క్షణాల్లోనే అన్ని విషయాల్ని తెలుసుకునే ప్రపంచంలో పెరుగుతున్నారు. వాళ్ల లోకమే వేరు.. కానీ వ్యక్తిగతంగా ఏది ముఖ్యమో గ్రహించలేకపోతున్నారు''.

జీవితమంతటికీ అదే ముఖ్యం

''నేను నటించిన 'దిల్ వాలే దుల్హనియా లే జాయేంగే' సినిమా నాటికి, నేటి ప్రపంచానికి చాలా తేడా ఉంది. అందులో నేను పోషించిన సిమ్రాన్ లాంటి అమ్మాయిలు ఈ కాలంలో ఉండకపోవచ్చు. ఆమె కుటుంబానికి ఎక్కువ విలువనిస్తుంది. ప్రస్తుతం యువత జీవితానికి సంబంధించిన నిర్ణయాలను తీసుకోవడానికి తమ తల్లిదండ్రుల అనుమతి కోరే ఆలోచన కాలక్రమేణా మారిపోయింది. 18, 19ఏళ్లు ఉన్నవాళ్లెవరూ తమ నాన్న దగ్గరికి వెళ్లి 'ప్లీజ్ నాన్న ఈ ట్రిప్‌కు తీసుకెళ్లొచ్చు కదా' అని అడుగుతారని నేను అనుకోను. దానికి బదులుగా 'నాన్న నేను ఈ స్కూల్ ట్రిప్‌కు తప్పకుండా వెళ్లాలి. దీని ఖర్చు నువ్వే భరించాలి' అని అనే వాళ్లే ఎక్కువ. జీవితం నుంచి మనం ఏం పొందినా.. చివరికి బంధాలు, కుటుంబమే ముఖ్యమనే విషయాన్ని యువ ప్రేక్షకులు, జెన్‌జీ వాళ్లు గ్రహించాలని కోరుకుంటున్నా. మీ కుటుంబం... మీ కుటుంబమే. వారు మిమ్మల్ని ప్రేమిస్తారు. అసలు జీవితమంతటికీ అదే ముఖ్యం''

ఐపీఎల్ నుంచి ధోని ఔట్?

దిల్లీ: పిక్క గాయం కారణంగా ధోని ఈ ఐపీఎల్‌లో ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. కానీ చెన్నై జట్టుతో పాటే ఉంటున్నాడు. మంగళవారం దిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్ కోసం ధోని జట్టుతో పాటు వెళ్లకపోవడంతో అతడు 2026 ఐపీఎల్‌కు పూర్తిగా దూరమైనట్లేనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ధోని ప్రస్తుతం తమతో లేడని, గాయం నుంచి కోలుకుంటున్నాడని సీఎస్కే బౌలింగ్ సలహాదారు సిమన్స్ చెప్పాడు. ధోని జట్టుతో పాటు దిల్లీకి రాలేదని తెలిపాడు. ధోనికి ఇదే చివరి ఐపీఎల్ అని భావిస్తున్నారు. సీఎస్కే 2026 ఐపీఎల్‌లో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో నెగ్గి, అయిదు ఓడిపోయింది. పాయింట్ల పట్టికలో ఆరో స్థానంలో ఉంది.

ఆటగాళ్ల వెంట అమ్మాయిలు.. బీసీసీఐ గుర్రు?

ముంబయి: క్రికెటర్లు ప్రేమలో పడడం.. ప్రేయసిని వెంటేసుకుని షికార్లు చేయడం కొత్తేమీ కాదు. కానీ ఈ మధ్య కొందరు అమ్మాయిలు క్రికెటర్లతో పాటు మైదానాల్లోకి, ఆటగాళ్లకు మాత్రమే అనుమతి ఉన్న ప్రదేశాల్లోకి కూడా వచ్చేస్తుండడం చర్చనీయాంశం అవుతోంది. ఐపీఎల్‌లో ఇలాంటి దృశ్యాలు తరచుగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ముంబయి ఇండియన్స్ సారథి హార్దిక్ పాండ్య.. తన కొత్త ప్రేయసి మహీకాతో కలిసి చేస్తున్న హంగామాపై అభిమానుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఈ సీజన్లో యశస్వి జైస్వాల్, ఇషాన్ కిషన్, అర్ష్‌దీప్ సింగ్ సైతం తమ గర్ల్‌ఫ్రెండ్స్‌ను మైదానాల్లోకి, తాము బస చేసే హోటల్‌లకు తీసుకు రావడం అందరి దృష్టిలో పడింది. దీనిపై బీసీసీఐ ఇప్పుడు సీరియస్ అవుతున్నట్లు సమాచారం. రాజస్థాన్ రాయల్స్ మేనేజర్ రోమి బిందర్ డగౌట్లో మొబైల్ వాడడం, ఆ జట్టు కెప్టెన్ రియాన్ పరాగ్ డ్రెస్సింగ్ రూంలో ఈసిగరెట్ తాగడం లాంటి ఘటనలతో ఇప్పటికే ఐపీఎల్ ప్రతిష్ఠ కొంత దెబ్బ తింది. వారిపై కఠిన చర్యలు చేపట్టనందుకు బీసీసీఐపై విమర్శలు తప్పలేదు. ఇప్పుడు ఆటగాళ్ల వెంట అమ్మాయిలు అనుమతి లేని ప్రదేశాలకు వెళ్తుండడంపై చర్చ జరుగుతోంది. ఐపీఎల్ జట్లకు సంబంధించి అంతర్గత సమాచారాన్ని వీళ్లెవరైనా బయటపెడితే, తెలిసో తెలియకో మ్యాచ్ ఫిక్సర్లకు సహకరిస్తే పరిస్థితి ఏంటనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. క్రికెటర్ల వ్యక్తిగత జీవితాల్లో బీసీసీఐ జోక్యం చేసుకోదు కానీ.. వారి వల్ల ఆటకు ఇబ్బంది తలెత్తినా, భారత క్రికెట్ ప్రతిష్ఠ దెబ్బ తినేలా ఉన్నా ఊరుకోదు. ఈ నేపథ్యంలో క్రికెటర్లకు హెచ్చరికలు జారీ చేయొచ్చని.. గర్ల్‌ఫ్రెండ్స్ విషయంలో కొన్ని షరతులు కూడా విధించొచ్చని తెలుస్తోంది.

మేం రెండోది గెలవాలనుకుంటున్నాం: జెమీమా రోడ్రిగ్స్

ఇంగ్లాండ్ వేదికగా జూన్‌లో మహిళల టీ20 ప్రపంచ కప్ మొదలుకానుంది. ఇప్పటికే టీమ్‌ఇండియాను బీసీసీఐ సెలక్షన్ కమిటీ ప్రకటించింది. ఇటీవలే వన్డే ప్రపంచ కప్‌ను గెలిచిన భారత్ మంచి జోష్ మీదుంది. తాము రెండో కప్‌ను గెలుచుకోవాలని అనుకుంటున్నట్లు మహిళా క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్ వెల్లడించింది. అమోల్ మజుందార్‌తో కలిసి ఆమె ఐఐఎస్ఎంలో డిగ్రీల ప్రదాన కార్యక్రమంలో పాల్గొంది. ఈ సందర్భంగా టీమ్ ప్రిపరేషన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ''మేం ఇంతకుముందు ఒక ఐసీసీ ట్రోఫీ నెగ్గాం. రెండో దానిని కైవసం చేసుకోవాలనే స్ఫూర్తితో బరిలోకి దిగుతాం. మా సన్నద్ధత చాలా బాగుంది. ఇదేమీ స్క్వాడ్ ప్రకటన అనంతరం మొదలుకాలేదు. గతేడాది వన్డే ప్రపంచ కప్ తర్వాతనే ప్రారంభించాం. శ్రీలంకతో సిరీస్ సమయంలో మా కోచ్ అమోల్ మజుందార్ ఓ మాట చెప్పారు. 'ఇప్పుడు టీ20 ప్రపంచకప్ సన్నద్ధతలో తొలి రోజు మొదలవుతోంది. అదే లక్ష్యంతో ప్రతి మ్యాచ్ ఆడాలి' అని అన్నారు. జట్టులోని ప్రతి క్రికెటర్ ఇదే భావనతో ఉన్నాం. సందని ఈసారి కీలక పాత్ర పోషిస్తుందని భావిస్తున్నా. ఏదో ఒక మ్యాచ్‌లో బాగా ఆడి ఆమె తనను ప్రూవ్ చేసుకోలేదు. మొదట్నుంచి నిలకడగా ఆడుతోంది. ఎంతో అనుభవం కలిగిన ప్లేయర్లు ఉన్నారు. వారి నేతృత్వంలో భారీ వేదికపై మెరుపులు మెరిపిస్తుందని ఆశిస్తున్నా'' అని జెమీమా తెలిపింది. టీ20 ప్రపంచ కప్‌లో భారత్ ప్రయాణం జూన్ 14న పాకిస్థాన్ మ్యాచ్‌తో మొదలవుతుంది. ఈ గ్రూప్‌లో ఈ రెండు జట్లు మాత్రమే కాకుండా.. ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, నెదర్లాండ్స్, శ్రీలంక కూడా ఉన్నాయి.

దెబ్బ తిన్నాక.. దంచి కొట్టింది

ముంబయికి ఓ విజయం
చెలరేగిన రోహిత్, రికెల్టన్
లఖ్‌నవూకు వరుసగా ఆరో ఓటమి

8 మ్యాచ్‌ల్లో 6 ఓడి పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న లఖ్‌నవూ సూపర్‌జెయింట్స్ ఒకవైపు.. 9 మ్యాచ్‌ల్లో ఏడు పరాజయాలతో ప్లేఆఫ్స్ రేసుకు దాదాపుగా దూరం అయిన ముంబయి ఇండియన్స్ ఇంకోవైపు.. ఈ సీజన్లో ఘోరమైన ప్రదర్శన చేస్తున్న రెండు జట్ల మధ్య పోరులో ముంబయి పైచేయి సాధించింది. ఎల్ఎస్‌జీ భారీ స్కోరే చేసినప్పటికీ వెరవని ముంబయి.. లక్ష్యాన్ని అలవోకగా ఛేదించేసింది. గాయం నుంచి కోలుకుని ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన రోహిత్ శర్మతో పాటు అతడి ఓపెనింగ్ భాగస్వామి రికెల్టన్ కూడా చెలరేగడంతో ముంబయి సునాయాస విజయాన్నందుకుంది.

ప్లేఆఫ్స్ అవకాశాలు దాదాపుగా దూరమైన స్థితిలో ముంబయి ఇండియన్స్ ఓ విజయాన్నందుకుంది. సోమవారం ఆ జట్టు 6 వికెట్ల తేడాతో లఖ్‌నవూను మట్టికరిపించింది. మొదట నికోలస్ పూరన్ (63; 21 బంతుల్లో 1×4, 8×6), మిచెల్ మార్ష్ (44; 25 బంతుల్లో 4×4, 3×6), హిమ్మత్ సింగ్ (40 నాటౌట్; 31 బంతుల్లో 2×4, 2×6) మెరుపులతో మొదట ఎల్ఎస్‌జీ 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. ముంబయి బౌలర్లలో కార్బిన్ బోష్ (2/20) ఆకట్టుకున్నాడు. అనంతరం రికెల్టన్ (83; 32 బంతుల్లో 6×4, 8×6), రోహిత్ శర్మ (84; 44 బంతుల్లో 6×4, 7×6) రెచ్చిపోవడంతో ముంబయి 18.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. లఖ్‌నవూకిది వరుసగా ఆరో ఓటమి. మొత్తంగా ఏడో ఓటమితో ఆ జట్టు ప్లేఆఫ్స్‌కు దాదాపుగా దూరమైంది.

నువ్వానేనా: లక్ష్యం పెద్దదైనప్పటికీ.. ముంబయి ఛేదనలో ఏమాత్రం ఇబ్బంది పడలేదు. ఓపెనర్లు నువ్వానేనా అన్నట్లు భారీ షాట్లతో చెలరేగడంతో ముంబయి పని తేలికైపోయింది. ఆరంభంలో రికెల్టన్ జోరు సాగినా.. తర్వాత రోహిత్ రెచ్చిపోయాడు. అవేష్ ఖాన్ వేసిన ఆరో ఓవర్లో రోహిత్ వరుసగా 4, 4, 6, 6 బాదేసి వాంఖడేను ఉర్రూతలూగించాడు. మణిమారన్ సిద్ధార్థ్ వేసిన తొమ్మిదో ఓవర్లో రోహిత్ ఓ సిక్స్ బాది అర్ధశతకం (27 బంతుల్లో) పూర్తి చేసుకోగా.. రికెల్టన్ రెండు సిక్సర్లు, ఒక ఫోర్ బాదాడు. 22 బంతుల్లోనే 50 మార్కును అందుకున్న రికెల్టన్.. ఆ తర్వాత మరింత చెలరేగాడు. 10 ఓవర్లకే ముంబయి 127 పరుగులు చేసి విజయానికి బలమైన పునాది వేసుకుంది. శతకం దిశగా సాగుతున్న రికెల్టన్‌ను మోసిన్ ఔట్ చేసినా.. రోహిత్ ధాటిని కొనసాగించడంతో ముంబయి లక్ష్యం వైపు పరుగులు పెట్టింది. రోహిత్ కూడా సెంచరీ ముంగిట ఔటైనా.. తిలక్ (11), సూర్యకుమార్ (12) విఫలమైనా.. ముంబయికి ఇబ్బంది లేకపోయింది. సాధించాల్సిన రన్‌రేట్ అదుపులోనే ఉండడంతో నమన్ ధీర్ (23 నాటౌట్), జాక్స్ (10 నాటౌట్) మిగతా పని పూర్తి చేశారు.

దంచేసిన పూరన్, మార్ష్: వరుసగా అయిదు ఓటముల పాలై ఆత్మవిశ్వాసం సన్నగిల్లిన లఖ్‌నవూ.. ఈ మ్యాచ్‌లో బ్యాటుతో మెరుగైన ప్రదర్శన చేసింది. విదేశీ కోటాలో నలుగురు బ్యాటర్లనే ఎంచుకోగా... అందులో ఇద్దరు (పూరన్, మార్ష్) మెరుపు ఇన్నింగ్స్‌లతో జట్టును తిరుగులేని స్థితిలో నిలబెట్టారు. కానీ ఇన్నింగ్స్ రెండో అర్ధంలో వేగంగా పరుగులు చేయలేక అనుకున్న దాని కంటే ఎల్ఎస్‌జీ తక్కువ స్కోరే చేసింది. సీజన్లో తొలి మ్యాచ్ ఆడే అవకాశం అందుకున్న ఇంగ్లిస్ (13) ఎక్కువసేపు నిలవకపోయినా.. మరో ఓపెనర్ మిచెల్ మార్ష్ చెలరేగి ఆడి జట్టుకు బలమైన పునాది వేశాడు. ఈ ఐపీఎల్‌లో ఘోరంగా విఫలమవుతున్నప్పటికీ మరో అవకాశం అందుకున్న నికోలస్ పూరన్.. ఎట్టకేలకు తన మార్కు ఇన్నింగ్స్ ఆడాడు. స్పిన్నర్ విల్ జాక్స్ వేసిన అయిదో ఓవర్లో మూడు సిక్సర్లతో లయ అందుకున్న పూరన్.. తర్వాత ఘజన్‌ఫర్ బౌలింగ్‌లో ఒక ఫోర్, రెండు సిక్సర్లు బాదేశాడు. దీపక్ చాహర్ బౌలింగ్‌లోనూ రెండు సిక్సర్లతో కేవలం 16 బంతుల్లోనే అతను అర్ధశతకాన్నందుకున్నాడు. మరో ఎండ్‌లో మార్ష్ కూడా భారీ షాట్లు ఆడాడు. దీంతో 8 ఓవర్లకే ఎల్ఎస్‌జీ 123/1తో తిరుగులేని స్థితికి చేరుకుంది. ఆ జట్టు 300 కొట్టి రికార్డు సృష్టిస్తుందా అనిపించింది ఆ దశలో. అయితే కార్బిన్ బోష్ ఒకే ఓవర్లో పూరన్, మార్ష్‌లను ఔట్ చేసి లఖ్‌నవూ జోరుకు బ్రేకులేశాడు. వైఫల్యాన్ని కొనసాగిస్తూ కెప్టెన్ పంత్ (15) త్వరగా ఔటైపోవడంతో స్కోరు వేగం పడిపోయింది. 1215 మధ్య 4 ఓవర్లలో ఎల్ఎస్‌జీ కేవలం 20 పరుగులే రాబట్టింది. అయితే హిమ్మత్, మార్‌క్రమ్ (31 నాటౌట్; 25 బంతుల్లో 1×4, 1×6) ధాటిగా ఆడడంతో ఘజన్‌ఫర్, రఘు శర్మ వరుస ఓవర్లలో 17, 14 పరుగులు సమర్పించుకున్నారు. 17 ఓవర్లకు స్కోరు 206/5. కానీ చివరి 3 ఓవర్లలో ముంబయి బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేయడంతో 22 పరుగులే వచ్చాయి.

లఖ్‌నవూ ఇన్నింగ్స్: మిచెల్ మార్ష్ (సి) నమన్ (బి) బోష్ 44; ఇంగ్లిస్ (సి) సూర్యకుమార్ (బి) ఘజన్‌ఫర్ 13; పూరన్ (సి) రికెల్టన్ (బి) బోష్ 63; పంత్ (సి) రికెల్టన్ (బి) జాక్స్ 15; మార్‌క్రమ్ నాటౌట్ 31; అక్షత్ రఘువంశీ (సి) అండ్ (బి) రఘు శర్మ 11; హిమ్మత్ సింగ్ నాటౌట్ 40; ఎక్స్‌ట్రాలు 11

మొత్తం: (20 ఓవర్లలో 5 వికెట్లకు) 228;

వికెట్ల పతనం: 129, 2123, 3125, 4148,

బౌలింగ్: దీపక్ చాహర్ 40430; బుమ్రా 40450; ఘజన్‌ఫర్ 40501; విల్ జాక్స్ 2-03-41; కార్బిన్ బోష్ 2-02-02; రఘు శర్మ 4-0-361

ముంబయి ఇన్నింగ్స్: రికెల్టన్ (సి) ఇంగ్లిస్ (బి) మోసిన్ 83; రోహిత్ (సి) షమి (బి) సిద్దార్థ్ 84; తిలక్ (సి) మార్‌క్రమ్ (బి) సిద్దార్థ్ 11; సూర్యకుమార్ (సి) పూరన్ (బి) షమి 12; నమన్ నాటౌట్ 23; జాక్స్ నాటౌట్ 10; ఎక్స్‌ట్రాలు 6;

మొత్తం: (18.4 ఓవర్లలో 4 వికెట్లకు) 229;

వికెట్ల పతనం: 1143, 2177, 3189, 4213;

బౌలింగ్: షమి 40531; మోసిన్ 40471; ప్రిన్స్ యాదవ్ 3-0-2-40; అవేశ్ 3.40560; సిద్దార్థ్ 4-0-4-72

భారత ఆర్చర్లకు కఠిన పరీక్ష

షాంఘై: ఆసియా క్రీడల సన్నాహాల్లో భాగంగా ప్రపంచకప్ స్టేజ్ 2 ఆర్చరీ టోర్నీపై భారత్ గురిపెట్టింది. ఈ ఏడాది సెప్టెంబరు 19 నుంచి అక్టోబరు 4 వరకు జపాన్‌లోని ఐచి నాగోయాలో ఆసియా క్రీడలు జరగనుండగా.. జట్టు కూర్పే లక్ష్యంగా మంగళవారం ప్రారంభంకానున్న ప్రపంచ టోర్నీలో భారత్ బరిలో దిగుతుంది. అయితే సరైన ప్రణాళిక లేకపోవడం.. విదేశీ కోచ్ అందుబాటులో లేని కారణంగా ఈ పోటీల్లో భారత్‌కు కఠిన పరీక్ష ఎదురుకానుంది. సీజన్ ఆరంభంలో మెక్సికోలో జరిగిన ప్రపంచకప్ స్టేజ్ 1లో భారత్‌కు నిరాశ తప్పలేదు. మహిళల కాంపౌండ్ జట్టు నెగ్గిన స్వర్ణం మినహా మిగిలిన విభాగాల్లో జట్టు తేలిపోయింది. అగ్రశ్రేణి జట్టు దక్షిణ కొరియా గైర్హాజరైనా కూడా భారత రికర్వ్ ఆర్చర్లు పతక రౌండ్‌కు అర్హత సాధించడంలో విఫలమయ్యారు. ఆసియా క్రీడలకు మరో నాలుగు నెలలే గడువున్నప్పటికీ.. భారత జట్టుకు చీఫ్ కోచ్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత ఆర్చర్లు తమ వ్యక్తిగత కోచ్‌ల పర్యవేక్షణలోనే ఆడుతున్నారు. ఈ నేపథ్యంలో రికర్వ్‌లో భారత ఆర్చర్ల ప్రదర్శన ఎలా ఉంటుందో చూడాలి. ఇక కాంపౌండ్ విభాగంపై భారత్ భారీగా ఆశలు పెట్టుకుంది. నిలకడగా రాణిస్తున్న వెన్నం జ్యోతి సురేఖ ఆధ్వర్యంలో మహిళల జట్టు పతకంపై కన్నేసింది.

---భారత జట్లు

రికర్వ్: తరుణ్‌దీప్ రాయ్, అతాను దాస్, ధీరజ్ బొమ్మదేవర, యశ్‌దీప్ భోగే, దీపిక కుమారి, అంకిత భకత్, సిమ్రన్‌జీత్ కౌర్, కుంకుమ్ మొహొద్;

కాంపౌండ్: అభిషేక్ వర్మ, కుశాల్ దలాల్, ఓజాస్, సాహిల్ జాదవ్, జ్యోతి సురేఖ, అదితి స్వామి, ప్రగతి, మధుర ధమాంగోంకర్

బ్యాటర్ నుంచి స్పిన్నర్‌గా మారి

ఈ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఆకట్టుకుంటున్నాడు లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ శివాంగ్ కుమార్. ఈ 23 ఏళ్ల మధ్యప్రదేశ్ ఆటగాడు మొదటి నుంచి స్పిన్నర్ కాదు. టాప్ ఆర్డర్ బ్యాటర్‌గా కెరీర్‌ను ఆరంభించి.. ఆలస్యంగా స్పిన్నర్‌గా మారాడు. శివాంగ్ తండ్రి ప్రవీణ్ కూడా క్రికెటరే. పశ్చిమ బెంగాల్ తరఫున అతడు అండర్ 19 క్రికెట్ ఆడాడు. అయితే కుటుంబం కోసం క్రికెట్‌ను వదిలి రైల్వే ఉద్యోగంలో స్థిరపడ్డాడు. క్రికెట్లో ఎదగాలన్న తన కలను తనయుడు శివాంగ్ ద్వారా నెరవేర్చుకున్నాడు ప్రవీణ్. నాన్న బాటలోనే క్రికెటర్ అయ్యాడు శివాంగ్. అయితే రాష్ట్ర జట్టుకు ఎంపిక చేయకపోతుండడంతో క్రికెట్‌ను విడిచి చదువుపై దృష్టి సారించాలనుకున్నాడు. కానీ ఏడాది తర్వాత శివాంగ్ మనసు మార్చుకున్నాడు. తిరిగి క్రికెట్లోకి వచ్చాడు. గ్వాలియర్‌లోని తాన్‌సేన్ అకాడమీలో శివాంగ్ రాటుదేలాడు. టాప్‌ఆర్డర్ బ్యాటర్‌గా ఎదిగాడు. భోపాల్‌లో ఒక అండర్ 16 టోర్నీలో ఓపెనింగ్ కూడా చేశాడు. అప్పుడు అతడి భాగస్వామి ప్రియాంశ్ ఆర్య కావడం విశేషం. ఓ మ్యాచ్‌లో ప్రియాంశ్ 180, శివాంగ్ 160 పరుగులు చేశారు. అయితే రాష్ట్ర జట్టులో ఓపెనర్ స్థానానికి పోటీ ఉండడంతో తండ్రి సూచన మేరకు శివాంగ్ మణికట్టు స్పిన్నర్‌గా మారాడు. మధ్యప్రదేశ్ ప్రిమియర్ లీగ్‌లో భోపాల్ లెపార్డ్స్ తరఫున 2025 సీజన్లో శివాంగ్ 5 వికెట్లు తీసి సత్తా చాటాడు. 202526 దేశవాళీ సీజన్లో విజయ్‌హజారే ట్రోఫీలో 3 మ్యాచ్‌ల్లో 10 వికెట్లు పడగొట్టిన ఈ కుర్రాడిని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఈ ఏడాది మినీ వేలంలో రూ.30 లక్షలు పెట్టి దక్కించుకుంది. పవర్ ప్లేలో బ్యాటర్లకు కళ్లెం వేస్తున్న శివాంగ్.. ఈ సీజన్లో ఇప్పటిదాకా 8 మ్యాచ్‌ల్లో 6 వికెట్లు తీశాడు.

పేరుకే 'అన్‌క్యాప్‌డ్'.. అదరగొట్టేస్తోన్న యంగ్ 'ప్లేయర్స్'

ఎదురెదురుగా అంతర్జాతీయ ఆటగాడు ఓ కుర్రాడు.. సాధారణంగా వీరిద్దరిలో ఎవరిది పైచేయి అవుతుందని అనుకుంటాం.. ఎంతో అనుభవం కలిగిన సదరు ఇంటర్నేషనల్ ప్లేయర్‌దే కదా.. కానీ, ఐపీఎల్ 2026 సీజన్‌లో కుర్రాళ్ల దెబ్బకు హేమాహేమీలే చిత్తైపోయారు. పేరుకే 'అన్‌క్యాప్‌డ్'.. ఒక్కసారి బరిలోకి దిగితే ప్రత్యర్థి ఫేడ్‌అవుట్. ఇదీ ప్రస్తుతం యువ క్రికెటర్ల ప్రదర్శన చూశాక ప్రతిఒక్కరి నోటా వినిపించే మాట.

వైభవ్ సూర్యవంశీ: ఈ పేరు కొత్తేం కాదు. గత సీజన్ నుంచి సంచలన ప్రదర్శనతో అదరహో అనిపిస్తున్నాడు. ప్రస్తుత ఎడిషన్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ఆడుతూ ఇప్పటికే 404 పరుగులు చేసిన వైభవ్.. టాప్ క్లాస్ బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించాడు.

ప్రియాంశ్ ఆర్య: అంతా వైభవ్, అభిషేక్ ఓపెనింగ్ గురించే ప్రస్తావిస్తారు కానీ.. వారిద్దరికి ఏమాత్రం తగ్గని ఆటగాడు ప్రియాంశ్ ఆర్య. పంజాబ్ కింగ్స్ విజయాల్లో అతడిదే కీలక పాత్ర. ఎనిమిది మ్యాచుల్లో 285 పరుగులు చేసిన ప్రియాంశ్ ఆర్య స్ట్రైక్‌రేట్ 247.82. ప్రస్తుతానికి ఇతడిదే అత్యధికం.

ప్రభ్‌సిమ్రన్ సింగ్: దిల్లీ క్యాపిటల్స్‌పై భారీ టార్గెట్ (265)ను పంజాబ్ కింగ్స్ ఛేదించిందంటే.. ప్రభ్‌సిమ్రన్ దూకుడే కారణం. మైదానం నలువైపులా షాట్లు కొట్టే ప్రభ్ 8 ఇన్నింగ్స్‌ల్లో 361 పరుగులు చేశాడు.

రఘువంశీ: కోల్‌కతా తరఫున ఈ సీజన్‌లో నిలకడగా ఆడుతోన్న ఒకేఒక్క ప్లేయర్ అంగ్‌క్రిష్ రఘువంశీ. వన్‌డౌన్ లేదా సెకండ్ డౌన్‌లో వస్తూ కేకేఆర్ ఇన్నింగ్స్‌ను నిలబెడుతోన్న రఘువంశీ ఇప్పటి వరకు 268 పరుగులు చేశాడు.

బ్యాటింగ్ విభాగంలో నమన్ ధిర్, సమీర్ రిజ్వీ, ఆయుష్ మాత్రే, ఆయుష్ బదోని, సలీల్ అరోరా, అనికేత్ వర్మ.. ఇలాంటి యువ క్రికెటర్లూ ఉన్నారు. వారితోపాటు తాజాగా హాఫ్ సెంచరీతో మెరిసిన కార్తిక్ శర్మనూ మరిచిపోకూడదు. అయితే, వీరంతా కొన్ని మ్యాచుల్లోనే ప్రభావం చూపించారు. ఆరంభంలో అదరగొట్టిన ఆయుష్ గాయం వల్ల లీగ్‌కే దూరమైన సంగతి తెలిసిందే. ఇప్పటివరకు ముగిసిన మ్యాచుల్లో అన్‌క్యాప్‌డ్ బ్యాటర్లు దాదాపు 3వేలకు పైగా పరుగులు చేయడం గమనార్హం.

బౌలర్లూ సత్తా చాటి.. బ్యాటర్ల హవా కొనసాగే టీ20ల్లో యువ బౌలర్లకు పెద్ద సవాలే. స్టార్ పేసర్లు, స్పిన్నర్లకు అనుభవం ఎక్కువ కాబట్టి నెగ్గుకురాగలరు. కానీ, మేం కూడా తక్కువ కాదని భారత యువ బౌలర్లు అదరగొట్టారు. పర్పుల్ క్యాప్ రేసులో సీనియర్లతోపాటు అన్షుల్ కాంబోజ్ (17 వికెట్లు) ముందున్నాడంటే అతడి ప్రభావం ఎలాఉందో అర్థం చేసుకోవచ్చు. చెన్నై సూపర్ కింగ్స్‌కు ప్రధాన

పేసర్‌గా మారాడు. ప్రిన్స్ యాదవ్ మరో సంచలనం. పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచిన లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ బౌలింగ్ ఎటాక్‌ను నడిపిస్తోంది ప్రిన్స్ యాదవ్, మోసిన్ ఖాన్. స్లో బంతులతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేయడంలో ప్రిన్స్ స్పెషలిస్ట్‌గా మారాడు. ప్రస్తుతం అతడి ఖాతాలో 13 వికెట్లు ఉండగా.. మోసిన్ 9 వికెట్లు పడగొట్టాడు. ఇక సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు కొత్త జోష్ తెప్పించిన ప్రఫుల్ హింగే, సకిబ్ హుస్సేన్ ఈ 'అన్‌క్యాప్‌డ్' బెస్ట్ బౌలర్ల జాబితాలో చోటు సంపాదించారు.